నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 8 మార్చి 2026 18 పేజీలు



# అబల కాదు... సబల...

- అడ్డంకులే సోపానాలుగా..
- ప్రగతి పథంలో సరికొత్త సంతకాలు
- పురుషులకు ధీటుగా మహిళా ప్రస్థానం
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేళ 'సూర్య' ప్రత్యేక కథనం



**సూర్య, వేములవాడ**

భారతీయ సాంస్కృతి. సాంప్రదాయాల కు కట్టుబడి మహిళలు అడుగడుగునా ఎన్నో అవరోదాలు ఎదుర్కొని అన్ని రంగాల లో అభివృద్ధి సాధిస్తూ ముందకు నడుస్తున్నారు. పురుషులకు దీటుగా మహిళలు సమర్థ వంతంగా పనిచేస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారు. ఎన్నో సమస్యలు, ఆటంకాలు, అవమానాలను అధిగమించి కింది స్థాయి నుండి ఒక్కో మెట్టు ఎక్కుతూ మహిళలు వారికి వారే ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒకప్పుడు మహిళలు ఇంటి గడపదాటి బయటకు రావడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. అలాంటిది మారుతున్న కాలానికి అనుగుణంగా నేటి సమాజంలో మహిళలు తను జీవితాల్లో మార్పు కోరుకుంటున్నారు. ఇంటికి పరిమితమైన ఆడవాళ్ళు కూడా బాహ్య ప్రపంచానికి తామేంటో రుజువు చేసుకుంటున్నారు. సమాజంలో మహిళలు తమ జీవితాల్లో మార్పు కోరుకుంటున్నారు. సమాజంలో మహిళలు మహారాణు ల్లా వెలుగొందుతూ తమ జీవితాలతో కొత్త వెలుగులు నింపుకుంటున్నారు. (మిగతా 2లో)





## తహసీల్దార్‌పై అక్రమ ఆస్తుల కేసు

- సుమారు రూ.4 కోట్ల ఆస్తులు వెలుగులోకి

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో

## రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ

- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

సూర్య గంగాధర 2లో



## సిరిసిల్లకు మణిమకుటం

- అన్ని వసతులతో కోర్టు సముదాయం.

### కక్షిదారులకు సత్వరనాయం సౌలభ్యం..

- రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్
- వర్చువల్ విధానంలో నూతన కోర్టు భవన సముదాయానికి శంకుస్థాపన

**సూర్య సిరిసిల్ల టౌన్**

కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు అన్ని వసతుల తో నూతన కోర్టు భవన సముదాయాలు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ తెలిపారు.సిరిసిల్లలో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో 12 రకాల న్యాయస్థానాలు సెల్లార్తోపాటు టెన్ ప్లస్ టు శైలిలో నిర్మాణాని కి శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా,రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానంలో (మిగతా 2లో)







నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 8 మార్చి 2026



# తల్లీబిడ్డల క్షేమంకు అంగన్వాడీలు నిలయాలు

**- కౌన్సిలర్ ఇప్పపూల మమత - అజయ్**

**- అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాశన, శ్రీమంతం వేడుక**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని 22వ వార్డు అంగ న్వాడీ కేంద్రంలో శనివారం అన్నప్రాశన, శ్రీమం తం చిన్నపాటి వేడుకగా నిర్వహించారు.స్థానిక కౌన్సిలర్ ఇప్పపూల మమత-అజయ్ ఆధ్వర్యం లో చిన్నారులకు అన్నప్రాశన, గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాలను ఘనంగా నిర్వహిం చారు.ఈ వేడుకలో భాగంగా ఐదు నెలలు నిండిన చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన తొలి ముద్దను తినిపించి అన్నప్రాశన చేశారు. అదేవిధంగా, గర్భిణీలకు సాంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించి, పండ్లు, పూలు, పౌష్టికా హార కిట్‌లను అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఇప్పపూల మమత మాట్లాడుతూ



మహిళా, శిశు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. తల్లీబిడ్డల క్షేమంకు అంగన్వాడీలు నిలయాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వా డీల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగ న్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ చిన్నారుల బరువును ప్రతిరోజూ రికార్డుల్లో నమోదు చేస్తూ, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలి పారు. మూడు నెలలు నిండిన గర్భిణీలందరూ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య జాగ్రత్తలను వివరించడంతో పాటు, వారికి బలవర్ధకమైన ఆహారాన్ని ప్రభు త్వం ఉచితంగా అందజేస్తోందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, వార్డు మహిళలు, చిన్నారుల తల్లిదండ్రులు ఉత్సా హంగా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో పేదల సొంతింటి కల సాకారమవుతుంది

**- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వన్నెల రమణారెడ్డి**

**సూర్య, బోయినపల్లి**



ఇందిరమ్మ రాజ్యం లో నిరుపేద కుటుం బాలకు అండగా నిలుస్తూ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు కు సాగుతోందని బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి అన్నా రు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో బోయినిపల్లి మండలం కోరెం గ్రామానికి చెందిన జుట్టు రేఖ - తిరుపతి కుటుంబానికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వన్నెల రమణారెడ్డి మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి కుటుంబాలకు సొంత ఇల్లు అనేది జీవితకాల కల అని అన్నారు. ఆ కలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజం చేస్తోందని తెలిపారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో స్థిరత్వం, భద్రత కల్పిస్తాయని అన్నారు.అలాగే చొప్పదండి ఎమ్మె ల్యే మేడిపల్లి సత్యం నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తూ పేద లకు ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు.ఈ కార్యక్ర మంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రోమాల అజయ్, కాంగ్రెస్ గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు ముద్దం వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు మండల ఆర్ఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు పులి హన్మాండ్లు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్మికుడి ఇంట తీరని శోకం

**-బాధిత కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ భరోసా**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని 20వ వార్డు మున్సిపల్ కార్మికుడు ఎదు రుగట్ల వినోద్ భార్య ఆకాంక్ష క్యాన్సర్ వ్యాధితో కొంత కాలంగా బాధపడుతుంది. శనివారం ఆసు పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది. దీంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలికి రెండు నెలల కూతురు ఉంది. సమాచారం తెలుసుకున్న వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఆ భగ వంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. ఆర్థిక సహాయం చేసి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**- నర్మాల రైతు వేదికలో కేకు కోసి వేడుకలు**
**- పలు రంగాల్లో విశిష్ట సేవలందించిన మహిళలకు సన్మానం**
**- నర్మాల సర్పంచ్ రాజబోయిన అర్చన**

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినో త్సవ వేడుకలు గ్రామంలోని రైతు వేదికలో గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన-ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘాలతో కలిసి కేక్ కట్ చేసి, గ్రామంలో విశిష్ట సేవలందిస్తున్న టీచర్లు, అంగన్వాడీ టీచర్లు స్వశక్తి సంఘాల అధ్యక్షులు మహిళా వర్కర్లను,పలువురు మహిళా మణులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ గొర్రె సుదర్శన్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదిత రులు పాల్గొన్నారు.

## భారత సివిల్ సర్వీసుల్లో విజయం సాధించిన తెలంగాణ అభ్యర్థులకు అభినందనలు

**- మండల బీజేపీ అధ్యక్షులు పరశురామ్ ఎడపల్లి**

**సూర్య, బోయినపల్లి**



భారత సివిల్ సర్వీసుల 2025 తుది ఫలితాలు వెలు వడిన సందర్భంగా విజయం సాధించిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన అభ్యర్థులందరికీ బోయినపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు పరశురామ్ ఎడపల్లి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.క్రమశిక్షణ, అంకితభావం స్పష్ట మైన లక్ష్యంతో చేసిన కృషి ఈ విజయానికి కారణమైందని పేర్కొన్నారు. సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన యువత కూడా కష్టపడి చదివి దేశంలోని అత్యున్నత సేవలైన సివిల్ సర్వీసుల్లో స్థానం సంపాదించగలరని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయని అన్నారు. దేశ అభివృద్ధి మరియు సుశాసన సాధనలో సివిల్ సర్వీసులకు కీలకమైన పాత్ర ఉందని తెలి పారు. ఈసారి అఖిల భారత సేవలకు ఎంపికైన అభ్యర్థులు ప్రజాసేవను ధ్యేయంగా తీసుకొని దేశాభివృద్ధికి తమ వంతు సేవలు అందించాలని ఆకాంక్షించారు.అలాగే ఈ విజయాలను ఆదర్శంగా తీసుకొని బోయినపల్లి మండలంలోని యువత ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని కష్టపడి చదివి భవి ష్యత్తులో సివిల్ సర్వీసుల్లో రాణించాలని కోరుకున్నారు.

## ట్యాంక్‌లను శుభ్రం చేయించిన సర్పంచ్ పద్మ

**సూర్య, గంభీరావుపేట**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని కేజీ టు పీజీ విద్యాలయంతో పాటు కస్తూర్బా గాంధీ విద్యాలయం లోని ట్యాంక్‌లను స్థానిక సర్పంచ్ మల్లు గారి పద్మ శనివారం శుభ్రం చేయించారు.సంవత్సరం కాలం నుండి ట్యాంక్‌లలో మట్టి పేరుకు పోయిం దని సర్పంచ్ దృష్టికి రావడంతో వెంటనే ట్యాంకులలోని మట్టిని తొలగించి, శుభ్రం చేయించారు.

## కార్యకర్తలకు మార్గదర్శకత్వం...

**- ముస్తాబాద్‌లో బీజేపీ శిక్షణ శిబిరం...**
**- ముస్తాబాద్‌లో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ శిబిరం...**
**- జీకే ఫంక్షన్ హాల్‌లో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం**

**సూర్య, ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ శిబిరం శనివారం మద్దికుంట రోడ్డులోని జీకే ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా బీజేపీ ఇంచార్జి మోహన్ రెడ్డి, అవునూర్ సర్పంచ్ నక్కదసరా రవి, రాష్ట్ర నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, సేవా కార్యక్రమాలు, ప్రజలతో అనుసంధానం వంటి అంశా లపై మార్గదర్శకత్వం ఇచ్చారు.కార్యకర్తలు సేవా దృక్పథంతో రాజకీయాలు చేయాలని, కేంద్ర పథకాలను ప్రజలకు చేర్చాలని, 2029 ఎన్నికలకు సిద్ధమవ్వాలని నాయకులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారాపు సంతోష్ రెడ్డి,మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతి, నాయకులు,మండల ప్రధాన కార్యదర్శి ఎద్దునూరి గోపి కృష్ణ, చీటినేని శ్రీనివాసరావు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

**- ఇరువురి అరెస్ట్, రిమాండ్, తరలింపు**
**- సిరిసిల్ల రూరల్ సిఐ కదిరే నాగేశ్వర రావు**

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలో ఇరువురు వ్యక్తులు గంజాయి సేవిస్తూ, విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న రామోజీపేట గ్రామానికి చెందిన చింతమడక అజయ్,పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన కోడిముంజ సాయి అనే ఇరువురుపై కేసు నమోదు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల రూరల్ సిఐ కే. నాగేశ్వరరావు తెలిపారు. గంజాయినీవిక్రయించేందుకు రాగా అనంతారం గ్రామ శివారులో పట్టుకొని వారి వద్ద నుండి 65 గ్రాముల గంజాయిని సీజ్ చేసి కేసు నమోదు చేసి, విచారణ చేపట్టిన సిరిసిల్ల రూరల్ సిఐ కదిరె నాగేశ్వరరావు నిందితులను జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తం రిమాండ్‌కు తర లించినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం

**సూర్య, తంగళ్లపల్లి**



మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని తంగళ్ళ పల్లి సర్పంచ్ మోర లక్ష్మీరాజం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... అర్హులైన వారికందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి లబ్ధి చేకూరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో సెక్రటరీ సమీర్, ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ, వార్డు సభ్యులు రెడ్డి కీర్తన, సద్ద శోభ, కోడం శ్రీధర్ పాల్గొన్నారు.

## కస్తూర్బా విద్యాలయంలో వైద్య శిబిరం

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యాలయంలోని 261 విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మల్లు గారి పద్మ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రభు త్వం ఆడపిల్లల సంరక్షణ సరైన బోధన మంచి ఆహారం అందించే కేజీబీవీ పాఠశాలలో సరైన పద్ధతులలో ఉపయోగించుకోవాలని, ఉపాధ్యాయ బృందం పిల్లలను ప్రత్యేక పర్యవేక్షణ చేస్తూ పరిశుభ్రమైన ఆహారాన్ని అం దించేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ, ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ అబినయ్, పుష్ప, అఖిల్, అరుణ కేజీబీవీ ప్రిన్సిపాల్ వసంత సిబ్బంది పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
జగిత్యాల
ఆదివారం 8 మార్చి 2026 4


# పదో తరగతే భవిష్యత్‌కు తొలిమెట్టు

**- కష్టపడి కాదు. ఇష్టపడి చదవాలి - మొబైల్ ఫోన్లు, టీవీలకు పిల్లలను దూరంగా ఉంచాలి**
**- ఏకీన్‌పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో టెన్త్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం**
**- బోర్డు పరీక్షలపై విద్యార్థులకు ఉపాధ్యాయుల దిశానిర్దేశం - విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నుల పంపిణీ**

**సూర్య కోరుట్ల రూరల్**



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు పదో తరగతే తొలి మెట్టు అని, ఇక్కడ వేసుకునే పునాదే ఉన్నత చదువులకు బాటలు వేస్తుందని 6వ వార్డు కౌన్సిలర్ శిరీష శేఖర్ రెడ్డి అన్నారు. కోరుట్ల పట్టణం 6వ వార్డు ఏకీన్‌పూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ శిరీష శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువును భయంతో కాకుండా ఇష్టపడి చదవాలని, అప్పుడే ఉత్తమ మార్కులు సాధించగలుగుతారని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్గం రాజేంద్ర ప్రసాద్, మాట్లాడుతూ.. పరీక్షల సమయం దగ్గరపడుతున్నందున తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులను టీవీలు, మొబైల్ ఫోన్లకు పూర్తిగా దూరంగా ఉంచాలని కోరారు. తరగతి గదిలో రోజువారీగా బోధించిన సబ్జెక్టులను, ప్రశ్నపత్రాలను ప్రతి రోజూ ఇంట్లో ఒకటికి రెండుసార్లు చదివేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న బోర్డు (పబ్లిక్) పరీక్షల పట్ల విద్యార్థులు ఎలాంటి ఆందోళన, భయం చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రణాళికాబద్ధంగా (టైమ్ టేబుల్ ప్రకారం) చదివితే మంచి గ్రేడ్లు సాధించవచ్చని భరోసా ఇచ్చారు. పరీక్షల సరళి, సమయపాలన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. చదువులో ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే తమను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల నిమిత్తం ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,శ్రీనివాస స్వామి, రాజిరెడ్డి, సంజీవరాణి, చైత్ర, లత, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణలో ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

**- పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాలలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముందస్తు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ విచ్చేసి, మహిళా సాధికారిత గురించి వివరించినారు. ప్రపంచంలో ప్రతి రంగంలో స్త్రీలు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని, నేటి విద్యార్థినులు కూడా సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ తాము ఎంచుకున్న రంగంలో కృషి చేస్తే మంచి విజయాలను సాధించవచ్చు అని, మనకు నిజమైన శ్రేయోభిలాషి అమ్మే అని,అమ్మతో అన్ని విషయాలు పంచుకుంటే తప్పులు జరగడానికి ఆస్కారం ఉండదని పేర్కొన్నారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన,ఉపన్యాస, క్విజ్,రంగోలి వీడియో మేకింగ్ పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ స్త్రీ యొక్క గొప్పతనం ఈనాటిది కాదని, సనాతన కాలం నుండి స్త్రీ వివిధ రంగాల్లో తన శక్తియుక్తులను చాటిందని, స్త్రీ మూర్తి గొప్పతనాన్ని ఎంత వర్ణించినా తక్కువేనని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మహిళా అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్,ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్ సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ అభియాన్‌పై అవగాహన సదస్సు

**సూర్య కోరుట్ల**



స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో గౌతమ్ హై స్కూల్ ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సునీత రాణి మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు మంచి ఆరోగ్యానికి మూలమని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త డబ్బాల్లో వేయాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు తరచూ కడుక్కోవడం, పరిశుభ్రమైన నీరు తాగడం వంటి అలవాట్లు పాటించాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థులు ఆసుపత్రి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డా. వినోద్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ డా. రమేష్, శానిటేషన్ సూపర్వైజర్ మర్రి సంతోష్, ఐసీఎన్ సురేందర్, జ్యోతిర్మయి, గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపి, కిజార్, క్రిస్టినా, విజయ నాయక్, స్కూల్ విద్యార్థులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హెల్త్ క్యాంప్

**సూర్య జగిత్యాల అర్బన్**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో హెల్త్ క్లబ్, శ్రావణి సామాజిక సాహితీ, సాంస్కృతిక సమాఖ్య, జగిత్యాల సంయుక్త ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాలలోని ప్రముఖ గైనకాలజిస్ట్ లైన డా. రోజా, డా. వినీలా వారి బృందంతో విచ్చేసి విద్యార్థులను పరీక్షించి చికిత్సను తెలిపి, మందులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని, డాక్టర్ల ద్వారా పరీక్ష చేపించుకొని లబ్ధి పొందారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ హెల్త్ క్యాంపులో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. చంద్రయ్య,సమాఖ్య అధ్యక్షులు డిండిగాల విట్టల్, కార్యవర్గ సభ్యులు,హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ జి.నీరజ, ప్రోగ్రాం ఆఫీసర్ డా. జి. శ్రీలత, రామచంద్రం, మల్లికార్జున్, డా. జమున, సునీత, సంగీత, వీణ, తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## 14 వ వార్డు అంగన్వాడీలో అన్నప్రాసన

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని 14వ వార్డు బోయవాడ అంగన్వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 14వ వార్డు కౌన్సిలర్ ధోనికేల శిరీష నవీన్ పాల్గొని చిన్నారులకు అన్నప్రాసన చేశారు. గర్భిణీ స్త్రీలు,బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య లక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ, అంగన్వాడి టీచర్ కారం రజనీ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో తనిఖీ చేసిన సర్పంచ్

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని ఉండేడ గ్రామంలో సర్పంచ్ ఆవుల మమతా తిరుపతి,అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి, చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, హాజరు శాతం రికార్డులను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం నాణ్యత, పరిశుభ్రతను పిల్లలకు, గర్భిణీలకు అందుతున్న బాలామృతం పౌష్టికాహార నాణ్యతపై అలాగే రికార్డుల పరిశీలన విద్యార్థుల హాజరు శాతం, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతు రవి పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం న్యాయవాదుల పోస్ట్ కార్డు ఉద్యమం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్లాస్టిక్ రహిత సమాజం మన లక్ష్యం, మన ఆరోగ్యం, మన పర్యావరణం మన చేతుల్లోనే అంటూ పోస్టు కార్డు ఉద్యమం చేపట్టిన జగిత్యాలకు చెందిన సీనియర్ న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డికి మద్దతు తెలుపుతూ శనివారం ధర్మపురి బార్ అసోసియేషన్ సభ్యులు పోస్ట్ కార్డులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసి పోస్టు బాక్స్‌లో వేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఆకుల వినోద్,జనరల్ సెక్రెటరీ మామిడాల శ్రీకాంత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ బందుల రమేష్, జాయింట్ సెక్రటరీ జితేందర్ రెడ్డి, ఏ.జి.పి. ఇమ్మడి శ్రీనివాస్, ఇంద్రకరణ్ స్పోర్ట్స్ సెక్రటరీ, న్యాయవాదులు కస్తూరి శరత్, గొంటి కిరీటి, హరిప్రసాద్, ప్రవల్లిక ,కీర్తి, ఊర్మిళ, బెత్తెపు లక్ష్మణ్, రౌతు రాజేష్, గడ్డం అనిల్, మనోహర్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో బాలమృతం పంపిణీ చేసిన కౌన్సిలర్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణం లోని నాలుగవ వార్డు అంగన్వాడీ పాఠశాలలో స్థానిక కౌన్సిలర్ క్యాదాసు నవీన్ చిన్నారులకు కోడిగుడ్లు, బాలామృతం పంపించేశారు. నవీన్ మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, అర్హులైన వారందరూ అంగన్వాడీ కేంద్రంలో తమ యొక్క పేర్లు నమోదు చేసుకొని ప్రభుత్వం ద్వారా అందే సరుకులు, ఇతర ప్రయోజనాలను పొందాలని సూచించారు. కార్యక్రమానికి తనను ఆహ్వానించి సన్మానించిన అంగన్వాడి టీచర్ జ్యోతి,ఏఎన్ఎం, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాగుల పరుశురామ్, కస్తూరి నరేష్ పాల్గొనడం జరిగింది.

## గర్భిణీ స్త్రీలు, చిన్నారుల పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గర్భిణీ స్త్రీలు, చిన్నారుల ఆరోగ్యానికి ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 40వ వార్డులో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రంలో శనివారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించి ఆశీర్వదించారు. అలాగే చిన్నారుల నిమిత్తం బాలామృతం, కోడిగుడ్లను పంపిణీ చేశారు. వార్డు ఏఎన్ఎం నర్స్, ఆర్పి, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**సూర్య మేడిపల్లి**



మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన కుక్కెర గంగమని అనే వివాహిత శనివారం రోజు తెల్లవారు జామున ఇంటిలో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. వివరాలలోనికి వెళితే గంగమణికి అంజయ్య అనే వ్యక్తితో వివాహం అయింది.వీరికి ఒక కొడుకు ఇద్దరు కూతుళ్లు. కొడు కు వేదాన్స్ మందబుద్ధి తో పుట్టడం వల్ల ఐదు సంవత్సరాల నుండి కొడుకు ఆరోగ్యం బాగాలేదని బాధపడుతూ మానసికంగా ఆవేదనకు గురై జీవితం మీద విరక్తి చెంది ఉరి వేసు కుని చనిపోయిందని మృతురాలి తండ్రి కాసాడి నడిపి గంగారం ఇచ్చిన ఫిర్యా దు మేరకు మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
ఆదివారం 8 మార్చి 2026



## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీసులకు ఘన సన్మానం

### -'ఖని' ఏసీపీ కార్యాలయంలో వేడుకలు

**సూర్య-గోదావరిఖని**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని ఏసీపీ కార్యాలయంలో మహిళా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఘన సన్మానం నిర్వహించారు. గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ స్థానిక పోలీస్ అధికారులతో కలిసి మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించి మహిళా పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ఏసీపీ కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందిని శాలువాలతో సత్కరించి వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఏసీపీ మడత రమేష్ మాట్లాడుతూ మహిళల్లో సంకల్పశక్తి, నిబద్ధత ఎక్కువగా ఉంటుందని, వారు ఏ రంగంలోనైనా గొప్ప విజయాలు సాధించగలరని అన్నారు. దేశంలో అన్ని రంగాల్లో మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుంటూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులు తమ పూర్తి శక్తి సామర్థ్యాలతో విధులు నిర్వహిస్తూ లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. పోలీస్ విభాగంలో మహిళా సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన తెలిపారు. పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ విధులు, కోర్టు డ్యూటీ ఆఫీసర్, రైటర్, పెట్రోలింగ్, బ్లూ కోట్స్, సైబర్ వారియర్స్, షీ టీమ్ ద్వారా పాఠశాలలు, కళాశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సమర్థవంతంగా సేవలందిస్తున్నారని అన్నారు. గృహహింస, వైవాహిక వివాదాల కేసుల్లో బాధిత మహిళలకు కౌన్సెలింగ్ అందిస్తూ మహిళా పోలీస్ అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. మహిళలు పలు రంగాల్లో సాధిస్తున్న విజయాలు రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్న ఏసీపీ, మహిళా అధికారులు ధైర్యంగా తమ బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. మహిళా పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్.ప్రసాద రావు, రామగుండం ఎస్సై సంధ్యారాణి, రామగిరి ఎస్సై దివ్య, గోదావరిఖని వన్ టౌన్ ఎస్సై అనూషతో పాటు మహిళ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానందిస్తాయి చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలి

**- కరస్పాండెంట్ సయ్యద్ నసీర్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి లో గల సన్ షైన్ లర్నింగ్ పాఠశాల లో చదువుతున్న విద్యార్థి కోడా రీ శ్రీహన్స్ రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికయ్యాడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో అండర్ 10 విభాగంలో కొడారీ శ్రీహన్స్ అమోఘమైన ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. ఈ పోటీలు మార్చి 8 న హైదరాబాదులో నిర్వహించ బడనున్నాయని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చేరి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోమరాజు శ్రీనివాస్, నిర్వాహకులు అభిషేక్ మహేందర్, సంతోష్ కోచ్ రేగళ్ల రవి తెలిపారు. ఈ సందర్భంగా అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ నసీర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో రాణించాలని, పాటలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసాన్ని కలిగిస్తాయని, రాష్ట్రస్థాయిలో కూడా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. వీరితోపాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శ్రీహన్స్ ఎంపిక పట్ల అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఇంకుడు గుంత పనులు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శనివారం ఇంకుడు గుంత పనులను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, రామగిరి ఎంపీఓ మూల సమ్మి రెడ్డి లు ప్రారంభించారు. వృధాగా నీరు పోకుండా ఉండేందుకు వీటిని ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవళిక ప్రశాంత్, పంచాయతీ సెక్రెటరీ గంగుల సంతోష్, పాఠశాల హెచ్ ఎం బుర్రి శ్యామ్, స్థానిక నాయకులు సందేవేన కుమార్, పానుగంటి ప్రశాంత్, భోగే.సతీష్, మేడకొండ తిరుపతి, పంచాయతీ సిబ్బంది కొండ శంకర్,ఖండే.సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## కన్నీటి కష్టాల్లో 'కొండంత భరోసా'

### అనారోగ్యంతో ఉన్న జర్నలిస్టుకు అల్లంకి శ్రీనివాస్ ఆర్థిక సాయం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్న పెద్దపల్లి గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. పెద్దపల్లి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కలవేన రాజేందర్ గత కొంతకా లంగా పక్షవాతంతో తీవ్ర అనా రోగ్యానికి గురై మంచాన పడ్డారు.రాజేందర్ తొలుత ఆసుపత్రిలో చేరిన సమయం లోనే విషయం తెలుసుకున్న అల్లంకి శ్రీనివాస్ వెంటనే స్పందించి, అప్పట్లోనే రూ. 5వేల ఆర్థిక సాయం అంది ంచి అండగా నిలిచారు. అయితే ప్రస్తుతం రాజేందర్ ఆరోగ్యం మరింత క్షీణించి, అచేతన స్థితిలోకి చేరు కోవడంతో ఆయన దీనస్థితిని చూసి చలించిన అల్లంకి శ్రీనివాస్ తాజాగా మరోసారి ఆ కుటుంబాన్ని పరామ ర్శించారు. తక్షణ సాయం కింద మరో 10వేల రూపాయల నగదును అందజేసి ఆ కుటుంబానికి కొండంత భరోసా కల్పించారు.కష్టకాలంలో ఉన్న తోటి మనిషిని ఆదుకోవడానికి రెండు విడతలుగా ఆర్థిక తోడ్పాటు నందించిన అల్లంకి శ్రీనివాస్ చొరవను స్థానిక జర్నలిస్టులు ప్రత్యేకంగా అభినందిం చారు. ఒక సామాన్యుడి కష్టాన్ని గుర్తించి, మానవత్వంతో స్పందించినం దుకు జర్నలిస్టులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజ సేవలో నిరంతరం ముందుండే అల్లంకి శ్రీనివాస్ ఉదారతపై స్థానికులు మరియు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తన వంతు సాయంతో అండగా నిలిచిన శ్రీనివాస్ కు రాజేందర్ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ ధన్యవాదాలు తెలిపారు.

## జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రజాపాలన కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వపిస్తున్న వంద రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జేఎన్టీయూ హైదరాబాద్ ఆదేశాల మేరకు మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు.. కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ రెండు అకడమిక్ బ్లాక్ ల మధ్య ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం కళాశాలకు చెందిన హౌజికేపింగ్ సిబ్బంది పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, ప్రజాపాలన కమిటీ సభ్యులు పింగిళి కృష్ణారెడ్డి, సదానందం, కుమార్, శ్రీధర్, హౌస్ కీపింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్తారం మండల అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు అండ

### - రూ.1.10 కోట్ల నిధుల విడుదల

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని గ్రామాల రూపురేఖలు మార్చేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భారీగా నిధులు మంజూరు చేయించారు. వివిధ గ్రామ పంచాయతీల్లో సి.సి. రోడ్ల నిర్మాణం, ఇతర మౌలిక వసతుల కల్పన కోసం కోటి పది లక్షల రూపాయలను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధుల రాకతో అడవి శ్రీరాంపూర్, కేసనపల్లి, దడియపూర్, హరిపురం, మారుపల్లి, జిల్లాలపల్లి, సీతంపేట, ఇప్పలపల్లి, ముత్తారం, పోతారం, మచ్చుపేట, లక్కారం, ఖమ్మంపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయి. మండల అభివృద్ధిపై మంత్రి చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ పట్ల ముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బియ్యాని శివకుమార్ హర్షం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచులు, తమ గ్రామాల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలు ఈ నిధులతో పరిష్కారం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మంత్రి నాయకత్వంలో ముత్తారం మండలాన్ని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని వారు స్పష్టం చేశారు.

## ఉపాధి హామీ కూలీలకు సన్మానం...

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్దబొంకూర్ గ్రామంలో గత సంవత్సరంలో అత్యధికంగా పనిచేసిన కూలీలు శాంతమ్మ, సూరమ్మ లను డిఆర్డివో కాళిందిని శాలువ కప్పి సన్మానం చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా పని చేసిన మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ కలువల తిరుపతి గ్రామ పంచాయతీ నుండి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం నర్సరీ ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఏపిడి సత్యనారాయణ , ఎపిఓ రమేష్ బాబు, టెక్నికల్ అసిస్టెంట్ దివ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ , ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## కళాశాల పరిసరాలు శుభ్రం చేసిన ఎన్ ఎస్ ఎస్ వాలంటర్లు....

**సూర్య - పెద్దపల్లి రూరల్**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్ద కల్వలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం కళాశాల పరిసరాలలో విద్యార్థులచే పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఎండిన ఆకులు కళాశాల పరిసరాలలో లేకుండా శుభ్రం చేసి, ప్లాస్టిక్ లాంటి వ్యర్థ పదార్థాలను ఏరివేసి పర్యావరణ నష్టం జరగకుండా వాటిని పూడ్చి వేశారు. కళాశాల ఆవరణలోని పిచ్చి మొక్కలు లేకుండా తొలగించి, ఎండిన ఆకులు మరియు పిచ్చిముక్కులను కాల్చకుండా సేంద్రియ ఎరువుగ మార్చేందుకు వాటిని డ్రమ్ములలో నిలువ ఉంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె లక్ష్మి నర్సయ్య, కళాశాల అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# “కన్న తల్లి”ని కాటికి పంపిన “కసాయి” కొడుకు...

**- జల్సాలకు అలవాటై డబ్బులు బంగారం మాయం చేసిన ఘనుడు - అన్న పెళ్లి ఆపాలని “దుర్మార్గపు ఆలోచన”**

**- నాలుగు రోజుల్లో కేసును చేదించిన పోలీసులు - అభినందించిన రూరల్ ఎసిపి విజయ్ కుమార్**

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రానికి చెందిన ఈరెళ్ల గౌరమ్మ 52 అనే వృద్ధురాలు ఈ నెల 3న హత్యకు గురైంది.. అనుమానాస్పద మృతి కేసుగా పోలీసులు నమోదు చేశారు. హత్య కేసును రామడుగు పోలీసులు నాలుగు రోజులు కేసులు ఛేదించి నిందితున్ని కటకటాల్లోకి పంపించారు. శనివారం రామడుగు పోలీస్ స్టేషన్లో ఏసీపీ విజయ్ కుమార్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ విజయ్ కుమార్ మాట్లాడుతూ రామడుగు మండల కేంద్రానికి చెందిన ఈరెల్లి గౌరమ్మ 52 అనే మహిళ ఈ నెల మూడున ఇంట్లో నిద్రిస్తున్న మధ్యాహ్నం సమయంలో పట్టపగలే హత్యకు గురైంది. మృతురాలికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు మహేష్ కుమార్ ఉపాధి నిమిత్తం సింగపూర్ కు తరచూ వెళ్లి వస్తుండేవారు. చిన్న కుమారుడు అనిల్ కుమార్ గ్రామంలో వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో మృతురాలి పెద్ద కుమారుడు మహేష్ తన నాన్న కి సింగపూర్ నుండి 5 లక్షలు వరి ధాన్యం 4 లక్షలు రైతుబంధు డబ్బులు బ్యాంకు ఖాతాలో వేశారు. మహేష్ కుమార్ పెళ్లి ఈనెల 8న జరగాల్సి ఉండగా పెళ్లి ఖర్చుల నిమిత్తం డబ్బు అవసరం ఉన్నాయని డ్రా చేద్దామని తండ్రి కొమరయ్య అనిల్ కుమార్ ని తీసుకొని రామడుగు లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకుకి వెళ్ళి



ఖాతాలో చెక్ చేయగా కేవలం లక్ష రూపాయలు మాత్రమే ఉన్నాయని బ్యాంకు అధికారులు తెలిపారు. పెద్ద కుమారుడు మహేష్ కు సంబంధించిన 12 గ్రాముల బంగారు బ్రాస్లెట్, రెండు బంగారం ఉంగరాలు అందులో ఒకటి ఏడు గ్రాములు మరొకటి ఆరు గ్రాములు ఇంట్లోకనిపించకుండా పోవడంతో వాటి గురించి అనిల్ కుమార్ ను అడగగా తెలంగాణ గ్రామీణ బ్యాంకులో కంటే ముద్ర బ్యాంకులో వడ్డీ ఎక్కువగా ఉందని డబ్బులు అందులో వేశానని అబద్ధం ఆడాడు. కాని చాలా రోజుల క్రితం బంగారం నేరస్తుని వద్ద ఉందని చెప్పాడు. కానీ ఏటీఎం గురించి అని అబద్ధం చెప్పి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో సంతకం నేరస్తుని నాన్న తో చేపించి లక్షల రూపాయలతో పాటు బంగారం కూడా కరీంనగర్ లో గుర్తు తెలియని వ్యక్తులకి అమ్మి నేరస్తుడు తన జల్సాలకి అనిల్ కుమార్ ఇష్టానుసారంగా ఖర్చు చేశాడు. పెళ్లి ఖర్చుల కోసం ఎలాగైనా డబ్బులతో పాటు బంగారం తీసుకురావాలి అని ఇంట్లో వాళ్ళు అందరు అనిల్ ను ఒత్తిడి చేయడంతో అదే రోజు మధ్యాహ్నం తీసుకొస్తానని బయటకు వెళ్ళాడు.. ఖర్చు చేసిన డబ్బులు బంగారం తండ్రి అన్నకు ఎలా ఇవ్వాలిఆలోచిస్తూ వుండగా ఈ నెల 3న మధ్యాహ్నం రామడుగు గ్రామానికి చెందిన గుమ్మల కిట్టయ్య కూతురు పెళ్లికి తండ్రి పెద్ద కుమారుడు మహేష్ వెళ్లారు. అనంతరం అమర కొండ సురేష్ని తీసుకొని మహేష్ పెళ్లి కార్డ్స్ పంచేందుకు కరీంనగర్ వెళ్లారు. ఎలాగైనా అన్న పెళ్లిని ఆపాలనిఇదే అదునుగా భావించి ఈ నెల మూడున మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న తల్లి గౌరమ్మను చిన్న కుమారుడు అనిల్ కుమార్ఇంట్లో ఉన్న కత్తి తీసుకువచ్చి తల్లి గొంతును కనికరం లేకుండా గట్టిగా కోయడంతో అక్కడికక్కడే మృతి చెందింది.కాగా ఈ నెల ఐదున మృతురాలి పెద్ద కుమారుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మృతురాలు చిన్న కుమారుడు అనిల్ కుమార్ను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారణ చేపట్టడంతో హత్య చేసిన తీరును నిందితుడు అనిల్ ఒప్పుకున్నాడు. హత్యకు ఉపయోగించిన కత్తి వస్తువులను ఎస్సై రాజు స్వాదినపరుచుకుని కేసును చాకచక్యంగా నాలుగు రోజుల్లో చేదించారు. నిందితుడు అనిల్ కుమార్ను అరెస్టు చేసి కటకటాలోకి పంపించారు. పత్తి కేసును తొందరగా ఛేదించినందుకు ఏసిపి విజయ్ కుమార్ ఎస్సై రాజు పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# మున్సిపల్‌లో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, వైస్ చైర్ పర్సన్ గూడూరు అంజలి, మున్సిపల్ మహిళ కార్మికులను, మెప్మా మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్ పర్సన్ అంజలీలను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అహ్మద్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**- మహిళ ప్రతినిధులు అంటే ఇద్దరేనా...!?**



శనివారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు జరగగా కేవలం చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లు మాత్రమే పాల్గొనడం పట్ల పలువురు మహిళ కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కేవలం ఇద్దరు మాత్రమే పాల్గొనడం మిగతా వారికి సమాచారం లేకపోవడాన్ని, తమను పిలవకపోవడాన్ని మిగతా మహిళా కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పాలకవర్గంలో మొత్తం 17 మంది మహిళ కౌన్సిలర్లు ఉండగా కేవలం ఇద్దరు మాత్రమే పాల్గొనడం వారిచేతనే కార్యక్రమం జరిపించడం తమను అవమానించినట్లేనని కౌన్సిలర్లు అభిప్రాయపడుతున్నారు. బిఆర్ఎస్, బిజెపి కౌన్సిలర్ కే కాకుండా, కాంగ్రెస్ మహిళా కౌన్సిలర్ల సైతం సమాచారం లేదని, మున్సిపల్ అధికారులు సైతం ఈ వ్యవహారంలో ప్రేక్షక పాత్ర వహించడం ఏమిటని అంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్యక్రమాలు చేపడితే తప్పనిసరిగా అందరికీ సమాచారం ఇవ్వాలని వారు అంటున్నారు.

# మహిళా సమరానికి చట్టమే ఆయుధం

**- జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ‘న్యాయ చైతన్య’ సదస్సు**

**సూర్య కరీంనగర్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు స్థానిక అపూర్వ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. రాణి ఆదేశాలతో ‘న్యాయ చైతన్య’ సదస్సును నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు మరియు పానెల్ అడ్వకేట్‌లు మాట్లాడుతూ ఆడపిల్లలకు కేవలం చదువు మాత్రమే కాదని తమను తాము రక్షించుకునే చట్టబలం కూడా ఉండాలని అన్నారు. వేధింపులను భరించడం అంటే నేరాన్ని ప్రోత్సహించడమేనని స్పష్టం చేశారు. నూతన భారతీయ న్యాయ సంహిత (దీఛీూ) లోని కఠినమైన సెక్షన్లు నేరగాళ్ల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పెళ్లి పేరుతో మోసం చేసే సెక్షన్ 69, వేధించే సెక్షన్ 78 వంటివి మహిళల భద్రతకు కవచంగా ఉన్నాయని వివరించారు. ఏ పోలీస్ స్టేషన్‌లోనైనా కేసు నమోదు చేసే ‘జీరో ఎఫ్.ఐ.ఆర్’ హక్కు గురించి బాధితులకు అందే ఆర్థిక పరిహారం, ఉచిత న్యాయవాది సదుపాయం గురించి తెలియపరిచారు. విద్యార్థినుల నుంచి విశేష స్పందన లభించింది. అపూర్వ కాలేజీ విద్యార్థినులందరూ ముక్తకంఠంతో మహిళా చైతన్య ప్రతిజ్ఞ చేస్తూ అన్యాయంపై గళమెత్తుతామని శపథం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సభ్యులు, పెరుక రంగ య్య పటేల్, చిట్టి చంద్ర ప్రకాష్ రెడ్డి, ఏ. కిరణ్ కుమార్, పానెల్ అడ్వకేట్‌లు ఎస్వీఆర్ కృష్ణ, బొజ్జ శ్రీలక్ష్మి, బాశెట్టి సమతా రాణి, నాజియా కుతీజా, తిరుమణి అశ్విని, బలుసుల శాంతి కుమార్‌లతో పాటు కళాశాల చైర్మన్ పి. వేణు, ప్రిన్సిపాల్ కే. మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ రాధికా,అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం మహిళా పానెల్ అడ్వకేట్ లకు, కళాశాలలోని 5 మంది ఉత్తమ విద్యార్థినులకు, ముగ్గురు మహిళా అధ్యాపకులకు, ఇద్దరూ మహిళ స్వీపర్లకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా శాలువాలతో సత్కరించి అభినందనలు.




## టవర్ సెంటర్లో వాటర్ కూలర్ ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణ టవర్ వద్ద నిత్య జనగణమన మిత్రబృందం, ఉత్తురీ గంగాధర్ ఆధ్వర్యంలో వుటూరి గంగారాం -సరోజనల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన వాటర్ కూలర్ చలివేంద్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ప్రారంభించారు.అంతకుముందు నిత్య జనగణమన కార్యక్రమంలో పాల్గొని జాతీయ గీతాలాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు తోట మల్లికార్జున్,డిష్ జగన్,కొలగాని సత్యం,ఏనుగుల రాజు,కౌన్సిలర్ బొలుసాని శ్రీనివాస్, కౌన్సిలర్ జ్ఞానేశ్వర్, బోడ్ల జగదీష్, రేపల్లె హరి కృష్ణ,సత్తయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారణ్యపురిలో డ్రైనేజీ పనులు ప్రారంభించిన మేయర్

**సూర్య కరీంనగర్**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పరిశుభ్రత,పారిశుద్ధ్యం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విద్యారణ్యపురి రోడ్ నెంబర్ 2లో మేయర్ కొలగాని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్ సాధినేని లావణ్య మునీందర్‌లు డ్రైనేజీ పనులకు భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో ప్రతి డివిజన్లో గుర్తించబడిన ఏరియాలలో పరిశుభ్రతకై నూతన డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్నట్లు,పాడైన వాటిని మరమ్మతులు చేయిస్తున్నామని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే ప్రథమ ప్రాధాన్యమన్నారు. కార్యక్రమంలో విద్యారణ్యపురి రోడ్ నెంబర్ 2 వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మహిళలు రాజకీయాల్లోకి రావాలి

**- డా. ఎడ్ల సాయి కృష్ణ ప్రియా**

**సూర్య కరీంనగర్**



మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి షేరింగ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. ఎడ్ల సాయి కృష్ణ ప్రియా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధి, పారదర్శక పాలన కోసం చదువుకున్న మహిళలు ధైర్యంగా రాజకీయాల్లోకి రావాలని ఆమె పిలుపునిచ్చారు. 2023లో పార్లమెంట్ ఆమోదించిన “నారీ శక్తి వందన్ అధినియమ్” ద్వారా లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం మహిళల రాజకీయ భాగస్వామ్యానికి దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. మహిళలు నిర్ణయాధికార స్థానాల్లోకి వస్తే విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక సాధికారత రంగాల్లో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.మహిళలు తమ సామర్థ్యాన్ని గుర్తించి నాయకత్వ బాధ్యతలు చేపట్టి దేశ అభివృద్ధికి ముందుకు రావాలని డా. సాయి కృష్ణ ప్రియా పిలుపునిచ్చారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా గుణుకులకొండాపూర్‌లో పరిశుభ్రత కార్యక్రమం

**సూర్య గన్నేరువరం**



ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రెండో రోజు గుణుకులకొండాపూర్ గ్రామంలోని పాఠశాల ప్రాంగణంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ, స్కూల్ హెచ్ఎం, గ్రామ పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు, ఎస్హెచ్జి మహిళా సంఘ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని పాఠశాల పరిసరాలను శుభ్రపరిచారు. గ్రామ పరిశుభ్రత, అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతో గుణుకులకొండాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ తెలిపారు.

# వైభవంగా శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామం లో వెలసిన శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు శు క్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక దేవతారాధ నలు, హోమాలు, అష్టోత్తర శతకలశ స్థాపన వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

**- ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయిన ఆలయం...**

ఉదయం 6 గంటల నుంచే సుప్రభాత సేవతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం నిత్యా భిషేకం, అర్చన, మంగళహారతి నిర్వహించారు. ఉదయం 8 గంటలకు నిత్యారాధనతో పాటు పరివార దేవత హోమం, దేవాలయ ధృగ్బలి,



దృష్టికుంభం వంటి క్రతువులను వేద పండితులు ఘనంగా నిర్వహించారు. మహాపూర్ణాహుతి, కుంభ ఉద్వాసన, కుంభప్రోక్షణ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. సాయం త్రం 6 గంటలకు "శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి లీలా వైభవ కళ్యాణోత్సవం" అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి అమ్మవార్ల కళ్యా ణాన్ని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కనులారా వీక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ వినోద్ కుమార్ శాస్త్రి, మల్లికార్జున స్వామిల ఆధ్వర్యంలో వేద ఆశీర్వచనం, ఆచార్య సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల య చైర్మన్ గుడిపాటి రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరి సహకారంతో ఈ వార్షికోత్సవ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యాయని, స్వామి వారి కృప అందరిపై ఉండాలని కోరుకుంటున్నా నని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీరామోజు చంద్రమౌళి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## విద్యారణ్యపురిలో డ్రైనేజీ పనులు ప్రారంభించిన మేయర్

**సూర్య, కరీంనగర్**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పరిశుభ్రత,పారిశు ధ్యం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విద్యారణ్యపురి రోడ్ నెంబర్ 2లో మేయర్ కొలగాని శ్రీనివాస్, కమి షనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్ సాధినేని లావణ్య మునీందర్‌లు డ్రైనేజీ పనులకు భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. కార్య క్రమంలో విద్యారణ్యపురి రోడ్ నెంబర్ 2 వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


**Passport Missing**

I, A. Srinidhi, D/o A. Suryaka nth Reddy, R/o H.No: 3-7-853/1, Vavilalapally, Karim nagar, Telangana, lost my Original Passport No. W9727585 while travelling from Karimnagar Bus Stand to Vavilalapally in an auto. If anyone finds it, please con-tact 7013938695.



**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిం దిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటన దారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైము లతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



**హెచ్చరిక**

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన మంద నవ్యశ్రీ, D/o. Late శ్రీనివాస్ Rep. by Mother మంద లావణ్య, W/o. Late శ్రీనివాస్, నివాసం: గోపాల్‌పూర్ గ్రామము, కరీంనగర్ రూరల్ మండల్ మరియు జిల్లా కరీంనగర్ గారు గౌరవనీయ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ (Spl. Mobile) కరీంనగర్ యందు "Partition and Seperate Possession and Declaring the Regd. Gift Settlement deed doc. No. 11214/2018, dt. 25-10-2018 as Null and void and not binding on plaintiff" అను దావా O.S. No. 27/2025 మంద నారాయణ S/o. Late Mallaiah, అనుముల అంజవ్వ, W/o. కొండయ్య, ఊరడి ఇందిర, W/o. వెంకయ్య గారిపై వేసినారు. ఇట్టి దావాలో గౌరవనీయ కోర్టువారు I.A. No. 10/2025 ద్వారా క్రింద చూపబడిన షెడ్యూల్ భూమి పై "Not to Martgage, alienate, transfer or change the physical features" అను Ad-Interim Injunction order మా క్లయింట్‌కు గ్రాంట్ చేసినారు. కావున ఎవరు కూడా క్రింద చూపబడిన షెడ్యూల్ భూమిని క్రయ విక్రయం చేయరాదు. చేసినచో అవి చెల్లనేరవు మరియు వారికి ఏలాంటి హక్కులు సంక్రమించవు మరియు మా క్లయింటు తీసుకోబోవు చట్టరీత్యా చర్యలకు బాధ్యులు అగుదురు. కావున హెచ్చరించనైనది. క్రింద చూపబడిన భూములు అన్ని గోపాల్‌పూర్ గ్రామము, కరీంనగర్ రూరల్ మండల్ మరియు జిల్లాకు చెందినవి.

1) Sy. No. 498/R, విస్తీర్ణం: Ac. 0-11 గుంటలు దీనికి హద్దులు: తూ: Land of others, ప: Land of మంద మధుసూదన్, ఉ: SC కాలనీ, ద: రోడ్డు.
2) Sy. No. 724/A/7, విస్తీర్ణం: ఎ. 0-0150 గుంటలు దీనికి హద్దులు: తూ: అనుముల నర్సయ్య భూమి, ప: మల్లన్న గుడి, ఉ: Gone Narsaiah భూమి, ద: అనుముల నర్సయ్య భూమి.
3) Sy. No. 723/B/6, విస్తీర్ణం: ఎ. 0-0025 గుంటలు దీనికి హద్దులు: తూ: గ్రామపంచాయతీ, ప: మంద మధుసూదన్ భూమి, ఉ: SC కాలనీ, ద: రోడ్డు.
4) Sy. No. 259/C2/4/3/2/1, విస్తీర్ణం: ఎ. 0-29 గుంటలు దీనికి హద్దులు: తూ: అనుముల నారాయణ, ప: అనుముల భీమయ్య భూమి, ఉ: అనుముల నర్సయ్య భూమి, ద: బోగుంట భీరయ్య భూమి.
5) Sy. No. 449/C, విస్తీర్ణం: ఎ. 0-03 గుంటలు హద్దులు: తూ: అనుముల తిరుపతి భూమి, ప: మెండ దేవయ్య భూమి, ఉ: అనుముల అంజయ్య భూమి, ద: మెండ మల్లయ్య భూమి.
6) Sy. No. 723, విస్తీర్ణం: ఎ. 0-04 గుంటలు హద్దులు: తూ: అనుముల కొండయ్య భూమి, ప: అనుముల రాములు భూమి, ఉ: రోడ్డు, ద: స్కూలు.
7) Sy. No. 724, విస్తీర్ణం: ఎ. 0-03 గుంటలు హద్దులు: తూ: అనుముల కొండయ్య భూమి, ప: రోడ్, ఉ: అనుముల రాములు భూమి, ద: స్కూలు.
8) Sy. No. 273A/2, విస్తీర్ణం: ఎ. 0-06 1/2 గుంటలు హద్దులు: తూ: మంద రాజమల్లు భూమి ప: Way, ఉ: మంద రాజమల్లు భూమి, ద: Way.
9) Sy. No. 725/B, విస్తీర్ణం: ఎ. 0-10 గుంటలు హద్దులు: తూ: Way, ప: ఇతరుల భూమి, ఉ: ఇతరుల భూమి, ద: రాజమల్లు భూమి.

ఇట్లు, **T.VENUGOPAL,** Advocate


## వ్యాసరచన పోటీలో శిశు మందిర్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య, కరీంనగర్ టౌన్**



విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సం స్థాన్-న్యూ ఢిల్లీ ద్వారా దేశ వ్యాప్తంగా నిర్వహింపబడుతున్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యార్థులకు నిబంధ ప్రతియోగిత (వ్యాస రచన) పోటీ ప్రతి సంవత్సరము మన శ్రీ సరస్వతీ శిశు మందిర్ కరినగర్ పాఠశాలకు శిశు వర్గంలో మల్లగల్ల సాన్విక 5వ, బాల వర్గంలో - బొల్లి ఆదిత్య 7వ, ప్రథమ స్థానం సాధించడం జరిగినది.దేశ వ్యాప్తంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలో మన కరినగర్ శిశు మందిర్ విద్యా ర్థులు రెండు శ్రేణుల్లో ప్రథమ స్థానం పొందడం మన పాఠశాలకు ఎంతో గర్వకారణం.విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కోలా అన్నా రెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, కొత్తూరి ముకుం దం, గోలి పూర్ణచందర్, గట్టు రాంప్రసాద్ తదితరులు అభినందనలు తెలి యజేశారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో మహిళా దినో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర విశిష్టమైనదని, వారు ప్రేమ మరియు సహనానికి ప్రతీకలని అన్నారు.మహిళలు కుటుంబ పోష ణతో పాటు ఉద్యోగ, వ్యాపార రంగాల్లో కూడా రాణిస్తూ దేశ ఆర్థికాభివృ ద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు. నేటి కాలంలో మహిళలు రాజకీయాలు, క్రీడలు, వ్యాపార రంగాల్లో ముందంజలో నిలుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో సుధా నారాయణమూర్తి, క్రీడారంగంలో హర్మన్ ప్రీత్ కౌర్ వంటి మహిళలు ఆదర్శమని కొనియా డారు.ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న మహిళా బోధన, బోధనేతర సిబ్బందిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగాధరలో సందడి చేసిన యాంకర్ నటి అనసూయ

**సూర్య, గంగాధర**



గంగాధర మండలంలో యాంకర్ నటి అన సూయ సందడి చేసింది. మండలంలోని మధు రనగర్‌లోని ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్స వానికి చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యంతో కలిసి శనివారం ప్రారంభం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పెద్ద షాపింగ్ మాల్స్ స్థాపించడం శుభపరిణామం అన్నారు.

## మహిళలే సమాజ అభివృద్ధికి మూలస్తంభం

**- అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకిడే**

**సూర్య, కరీంనగర్**




అంతర్జాతీయ మహిళా దినో త్సవం సందర్భం గా నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) అశ్విని తానాజీ వాకిడే ఐఏఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా పాత్ర సమాజ అభివృద్ధిలో అత్యంత కీలకమని, తాను ఈ స్థాయికి చేరుకోవడానికి తన తల్లి ఇచ్చిన ప్రేరణే కారణమని తెలిపారు. తల్లి ఇచ్చిన విలువలు, క్రమశిక్షణే జీవితంలో ముం దుకు నడిపించాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా ముందుకు సాగుతున్నారని అన్నారు. కార్య క్రమాల నిర్వహణకు సహకరించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఐఏఎస్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా. వెంకటరమణ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి సరస్వతి, లక్ష్మణరావు, శారద, సబిత, సునీత, సరిత, విజయలక్ష్మి, హరిప్రియ, సుస్మిత, శైలజ, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, ఒంటెల రవీందర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మిందర్ సింగ్, పోలు కిషన్, కోట రామస్వామి, శంకరయ్య, గంగారపు రమేష్, రాజేశ్వరరావు, సూర్యశ్రీ, లత, రాధిక, విజయలక్ష్మి, వీణ, స్వర్ణలత, జ్యోతి శ్రీ, ధనలక్ష్మి, లలిత, మేరీ పాల్గొన్నారు. అలాగే కమలాకర్, కరుణాకర్, అస్గర్, రాజేష్, భరద్వాజ్, రాజేష్ సాయి తది తరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక

# పేరుతో కాంగ్రెస్ మరో మోసం

**- బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్**

**సూర్య, కరీంనగర్**



కాంగ్రెస్ ప్రభు త్వం "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజు లు" పేరుతో మరో సారి అబద్ధాలతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్ని స్తోందని బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆరోపించారు. రెండు సంవత్సరాల క్రితం ప్రజాపాలన పేరుతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి ఆరు పథకాల కింద లక్షలాది దరఖాస్తులు స్వీకరించినా ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా అమలు కాలేదన్నారు. ప్రజల్లో వ్యతిరేకతను దాచిపెట్టేందుకు ఇప్పుడు కొత్త కార్యక్రమాలు చేపడుతున్నారని విమర్శిం చారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల ముందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిల దీయాలని పిలుపునిచ్చారు. కరీం నగర్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా మారిందని, డైలీ వాటర్ సరఫరా నిలిచిపోయినా ప్రభుత్వం పట్టించుకో వడం లేదని అన్నారు.ఎల్ఎండి నీటి మట్టం తగ్గిపోతుండటంతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తే ప్రమా దం ఉందని, దీనిపై ఇన్‌చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని తెలిపారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శానిటేషన్ కార్యక్రమం

**సూర్య, తిమ్మాపూర్**



ప్రజా పాలన-ప్రగతి ప్రణా ళిక కార్యక్రమంలో భాగం గా శనివారం మహాత్మా నగర్ గ్రామంలోని ZPHS హై స్కూల్‌లో సర్పంచ్ అధ్యక్షతన శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డ్ సభ్యు లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొని స్కూల్ పరిసరాలను శుభ్రపరిచారు.అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని ZPHS హై స్కూల్ ప్రిన్సిపాల్,మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు విజయవంతం చేశారు.

## శ్రీ చైతన్యలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, వెల్గటూర్**



వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఒక ముఖ్యమైన వేడుక. లింగ సమానత్వం మహిళల హక్కులు, సామాజిక ,ఆర్థిక, రాజకీయ విజయాలను గుర్తించడం, మహిళలపై హింసను నిరసిస్తూ ఈ రోజున జరుపుకుంటారని తెలిపారు.పాఠశాల కరస్పాండెంట్ బిదారి సతీష్ మాట్లాడుతూ మహిళా లేనిదే ఏది సాధ్యం కాదని తెలిపారు, గృహిణి స్థానం నుంచి రాష్ట్రపతి స్థానం వరకు అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సమత, వనజ, ఆండాళ్, రజిత, కళ్యాణి, సంధ్య, మల్లీశ్వరి, రజిత, అంజలి, మంజు భార్గవి, నవ్య, అనూష, సాహితీ, శిరీష, కార్తిక, స్వప్న, సువర్ణ, శిరీష, మానస, అనిత, కీర్తి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నాచుపల్లి ZPHS పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## - పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశం
## - విద్యార్థులతో కలిసి భోజనం చేసి వసతులపై సమీక్ష

**సూర్య కొడిమ్యాల**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే నిరంతరం శ్రమించాలంటూ జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సూచించారు. శనివారం కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ (ZPHS) పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. కామన్ మెనూ ప్రకారం విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను తనిఖీ చేశారు. వంటగది పరిశుభ్రత, ఆహార నిల్వ విధానాలు, స్టోర్‌రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు తదితర సరుకులను పరిశీలించి రికార్డులను పరిశీలించారు. అనంతరం పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం తీసుకుంటున్న ప్రణాళికలపై ప్రత్యేక అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.



విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక తరగతులు, రివిజన్ ప్లాన్, మోడల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు తెలుసుకుని కమిటీ సమావేశాలు నియమితంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న వసతులపై వివరాలు తెలుసుకున్నారు. పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి చదువు, లక్ష్యాలు గురించి తెలుసుకుని ప్రోత్సహించారు. చదువుపై ఆసక్తి పెంచుకుని భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులు, పాఠశాల, జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారికి అందుతున్న ఆహారం,వసతి సదుపాయాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, డిపివో మదన్ మోహన్, ఎంపీడీవో స్వరూప రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రామగుండంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష విస్తృత పర్యటన

## - కాల్వ పూడికతీత, రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు

**సూర్య-గోదావరిఖని**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం రామగుండం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగరంలో చేపట్టిన కాల్వ పూడికతీత పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గోదావరిఖని పట్టణంలోని 49వ డివిజన్ మార్కండేయ కాలనీలో కొనసాగుతున్న కాల్వ పూడికతీత పనులను పరిశీలించారు. పనులు సకాలంలో పూర్తి చేసి మురుగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రామగుండం ఎన్టీపీసీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల, రామగుండం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, కాంపౌండ్ వాల్, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ పనులను



వచ్చే మే నెల నాటికి పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతర్గాం మండలం కుందనపల్లి కేజీబీవీని కూడా కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో డార్క్ ఏరియా లేకుండా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, కోతుల సమస్యలు తలెత్తకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కాంపౌండ్ వాల్ నిర్మాణం, గ్రౌండ్ లెవెలింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రామగుండం పట్టణం మస్జిద్ చౌరస్తా నుండి లింగాపూర్ వరకు చేపట్టనున్న నాలుగు లైన్ రోడ్డు విస్తరణ పనులకు ఆటంకంగా ఉన్న పైప్‌లైన్ తరలింపు పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రామగుండం మండల పశు వైద్యశాలను తనిఖీ చేసిన కలెక్టర్ సిబ్బంది విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వేసవి దృష్ట్యా త్రాగునీటి సౌకర్యం కల్పించి, స్లాట్ ప్రకారం రిజిస్ట్రేషన్లు సకాలంలో జరిగేలా చూడాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ శాఖ డీఈ అప్పల్ నాయుడు, ఏఈ రాజ్‌కుమార్, రోడ్లు-భవనాల శాఖ ఏఈ జావిద్, ఇతర అధికారులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నుంచి డబ్బుల వసూళ్లు

## - ఎగ్జామ్ ఫీజు, టీ షర్ట్ల పేరుతో వసూలు...
## - ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ డిమాండ్...

**సూర్య, ముస్తాబాద్**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 6,7వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది.



విషయం తెలుసుకున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు పాఠశాలను సందర్శించి విద్యార్థులను వివరాలు అడుగగా ఎగ్జామ్ ఫీజు పేరుతో రూ.100 ఇచ్చామని విద్యార్థులు తెలిపారు. దీనిపై ఉపాధ్యాయులను ప్రశ్నించగా జిరాక్స్, పరీక్ష పేపర్ల కోసం డబ్బులు తీసుకున్నామని చెప్పారు. అలాగే దాతలు ఇచ్చిన టీ షర్టు సరిపోకపోవడంతో విద్యార్థుల నుంచి రూ.200 వసూలు చేశామని పొంతనలేని సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో ఇలా విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేయడంపై ఎన్ఎస్‌యూఐ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెడ్మాస్టర్,ఎంఈఓగా ఉన్న పాఠశాలలోనే ఈ ఘటన జరగడం ప్రజల్లో అయోమయానికి దారితీస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ పాఠశాలల్లా మారుతున్నాయా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం 1 నుంచి 8వ తరగతి చదివే విద్యార్థుల నుండి డబ్బులు తీసుకోవడం నిబంధనల ఉల్లంఘన కావున డబ్బులు వసూళ్లు చేసిన ఉపాధ్యాయులపై సంబంధిత అధికారుల ద్వారా చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ నాయకులు డిమాండ్ చేశారు.

# పేదోడి ఆత్మగౌరవ ప్రతీకలు ఇందిరమ్మ ఇళ్లు

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



ప్రతి పేద కుటుంబానికి గూడు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. చీర్లవంచలో లబ్ధిదారులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసి, కొత్త ఇళ్లలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ప్రజా ప్రభుత్వంలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని భరోసా ఇచ్చారు.ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని పేర్కొన్నారు.

# కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి అడ్డు లేను, నేను పని చేయకపోతే ప్రజలే శిక్షిస్తారు

## - ఫోర్ లైన్ రహదారి పనులు ప్రారంభం కాకపోవడం ఎంపీ అసమర్థత అని అన్నానా - అధిష్టానం ఆదేశాలు పాటించని వారు గ్రూపు రాజకీయాలు చేస్తున్నారు
## - త్వరలోనే కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకుంటా - ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

తాను జగిత్యాల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తున్నానని, తాను పనిచేస్తున్నానో లేదో జగిత్యాల ప్రజలు నిరంతరం గమనిస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కేంద్రీయ విద్యాలయం పనులు ప్రారంభం కాకపోవడానికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అడ్డుపడుతున్నాడంటూ చేసిన పలు ఆరోపణలపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ మోతె రోడ్డు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి తాను అడ్డుపడడం లేదని ఎంపీ ఆరోపణలు అన్ని అవాస్తవమన్నారు. పనిచేయకపోతే జగిత్యాల ప్రజలే తనను శిక్షిస్తారని, తనపై ప్రతిపక్ష నాయకులు కక్షగట్టి అపనిందలు వేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి ఐదు ఎకరాల భూమి సరిపోతుందని దానికోసం తాను మంత్రిని ముఖ్యమంత్రిని ఉత్తం కుమార్ రెడ్డిని వ్యక్తిగతంగా కలిసి కేంద్రీయ విద్యాలయం కోసం వాలంటరీ క్షేత్రంలోని భూమిని కేటాయించాలని అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించానని గుర్తు చేశారు. తన సొంత భూములు ఉన్న ప్రాంతంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు తాను ప్రయత్నాలు చేస్తున్నట్టు ఎంపీ చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. ఆ ప్రాంతంలో దాదాపు 3,000 మంది రైతుల కు సంబంధించి 3000 ఎకరాల భూమి ఉందని తనకు కేవలం 14 ఎకరాల భూమి మాత్రమే ఆ ప్రాంతంలో ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కేంద్రీయ విద్యాలయం, క్రికెట్ స్టేడియం, ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాలకు సర్వే నెంబరు 650, 695, 696, 697, 702 లలోని సంబంధించి ఐదు ఎకరాల స్థలం కేటాయింపుకై నవంబర్ 2025 నవంబర్ లో తాను ముఖ్యమంత్రి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రిలకు భూమి కేటాయింపుపై వినతి పత్రం సమర్పించానని, “వాలం తరీ”సంస్థ డైరెక్టర్ జనరల్ భూమి కేటాయింపు విషయాన్ని తిరస్కరించారని ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీ అరవింద్‌పై ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను మీలా గా విమర్శలు చేయను అంటూనే వరంగల్ నిజామాబాదు ఫోర్ లేన్ ప్రధాన రహదారి నిర్మాణం పనులు ఇప్పటివరకు ప్రారంభం కాకపోవడం ఇది ఎంపీ అరవింద్ అసమర్థత అని తాను ఎప్పుడైనా వ్యాఖ్యానించానా అంటూ చురకలు అంటించారు. కుల మత రాజకీయాలను ఆధారంగా తాను గెలవలేదని, అటువంటి రాజకీయాలు తాను చేయనని ఎమ్మెల్యే ఎంపీను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎన్నికలు చాలా రోజులు ఉన్నాయని ఇంకా రెండు సంవత్సరాల 9 నెలలు అధికారంలో ఉంటామని కలిసి పనిచేసే ఈ ప్రాంత అభివృద్ధి సాధించుకుందామని ఎంపీ అరవింద్ కు సూచించారు. ఆర్టికల్ 275 తో కేంద్రం ద్వారా గిరిజన ప్రాంతాలకు రావాల్సిన నిధులను కేంద్ర మంత్రి జోయల్ ఓరంను కలిసి వద్దే లింగాపూర్ ప్రాంతంలో గిరిజన ప్రాంతాలలో గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరానని ఎమ్మెల్యే తెలిపారు. తాను బలహీనుణ్ణి కాదని కాకపోతే ఓపిక కొంచెం ఎక్కువగా ఉందని అందుకే తన రాజకీయ ప్రత్యర్థులు చేసే ప్రతి విమర్శలపై స్పందించను అంటూ ఎమ్మెల్యే మాట్లాడారు. తాను మొదటి నుండి కాంగ్రెస్ కుటుంబానికి చెందిన వాడినని, గతంలో కాంగ్రెస్ నుండి అవకాశం లేకపోవడంతో బి.ఆర్.ఎస్ నుండి పోటీ చేయాల్సి వచ్చింది అన్నారు. అధిష్టానం ఆదేశాలు పాటించని వారు నేడు జగిత్యాలలో గ్రూపులు కట్టి రాజకీయాలు నడిపిస్తున్నారని, తనకు గ్రూపు రాజకీయాలు అవసరం లేదని, తాను త్వరలోనే కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకుంటానన్నారు. రాబోయే ఎన్నికల్లో తనకు పార్టీ టికెట్ ఇస్తే పోటీ చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తాను ఎవరికి భయపడనని తనను నమ్మి గెలిపించిన ప్రజలకు, కార్యకర్తలు, నాయకులకు జవాబు దారీగా ఉంటూ అందరికీ తాను జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, పర్వీన్ మున్నా, మాజీ చైర్మన్‌లు గిరి నాగభూషణం,అడువాల జ్యోతి లక్ష్మణ్,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,బాల శంకర్, క్యాదాసు నాగయ్య,నాయకులు తోట మల్లికార్జున్, డిష్ జగన్,కొలగాని సత్యం,కూసరి అనిల్,ఏనుగుల రాజు,కౌన్సిలర్ బొలుసాని శ్రీనివాస్, కౌన్సిలర్ జ్ఞానేశ్వర్, క్యాదాసు నవీన్, మ్యానపురి మహేష్, బోడ్ల జగదీష్, రేపల్లె హరి కృష్ణ, చందా పృధ్వి, అహమ్మద్, సత్తయ్య, శ్రీరామ్ బిక్షపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ పొన్నం రవిచంద్ర ‘ది ఫస్ట్ యాక్షన్ హీరో’కు గద్దర్ డాక్యుమెంటరీ పురస్కారం

**సూర్య, కరీంనగర్**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంద జేస్తున్న తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ లో కరీంనగర్ కు చెందిన డాక్టర్ పొన్నం రవిచంద్ర డాక్యుమెంటరీ విభాగంలో పురస్కారాన్ని సాధిం చారు. హైదరాబాదులో విలేకర్ల సమావేశంలో 2025 తెలుగు సినిమాలవివిధ విభాగాలకు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. డాక్యుమెంటరీ విభాగానికి సంబంధించి తెలంగాణ ముద్దుబిడ్డ బాలీవుడ్ లో 300కు పైగా సినిమాలలో నటించి, నిర్మించి దర్శకత్వం వహించిన పైడి జయరాజ్ జీవిత చిత్రంపై డాక్టర్ పొన్నం రవిచంద్ర రూపొందించిన “ద ఫస్ట్ యాక్షన్ హీరో” డాక్యుమెంటరీ రెండవ అత్యుత్తమ డాక్యుమెంటరీగా అవార్డు గెలుచు కుంది. డాక్టర్ పొన్నం రవిచంద్ర సీనియర్ జర్నలిస్టుగా, కవిగా, రచయితగా, డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాతగా, సినీ నిర్మాతగా తనదైన ముద్ర వేసిన సృజనశీలి. కరీంనగర్ ఫిలిం భవన్ కు కరీంనగర్ ఫిలిం సొసైటీ కి గత 8 ఏళ్ళ నుంచి అధ్యక్షుడిగా సినీ రంగ వికాసం కోసం, అత్యు




త్తమ సినిమాల ప్రదర్శన ద్వారా యువతలో సినిమా కళ పట్ల ఆసక్తిని కలిగించే దిశగా వారు ఎంతో కృషి చేస్తున్నారు. ఆ క్రమంలోనే పైడి జయరాజ్ గారి జీవిత ఇతివృత్తంతో ఎన్నో వ్యయప్రయాసలకోర్చి లక్షల రూపాయల వ్యయంతో ఈ డాక్యుమెంటరీని ఆయన రూపొం దించారు. దీనికోసం ముంబైకి వెళ్లి పైడి జయ రాజ్ గారి వారసులతో సంప్రదించి అరుదైన ఫోటోగ్రాఫ్ లను, వీడియోలని సేకరించి ఈ అరుదైన అపూర్వమైన డాక్యుమెంటరీని ఆయన రూపొందించడం విశేషం. దీనివల్ల తెలుగు ప్రపంచానికి తెలంగాణ సినీ ప్రేమికులకు పైడి



జయరాజ్ గారి గురించిన ఎన్నో విశేషాలు వెలుగు లోకి రావ డానికి, తెలంగాణ జాతి ఖ్యాతి సినీరంగం లో ఎదిగిన తీరుకు ఈ డాక్యుమెంటరీ అద్దం పట్టిందని, డాక్టర్ పొన్నం రవి చంద్రకు ప్రతిష్టాత్మక తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డు డాక్యుమెంటరీ విభాగంలో రావడం ఆనందదాయకమని కరీంనగర్ జిల్లాకు కవులు రచయితలు సినిమా ప్రేమికులు నలిమెల భాస్కర్, పి ఎస్ రవీంద్ర, నగునూరి శేఖర్, గాజోజు నాగభూషణం, మాడిశెట్టి గోపాల్, అనంత చార్య,కూకట్ల తిరుపతి, కందుకూరి అంజయ్య, బూర్ల వెంకటేశ్వర్లు, లక్ష్మీ గౌతమ్, అనిల్, వరాల మహేష్, ముజఫర్, కోలా రామచంద్ర రెడ్డి, అశోక్ రావు, శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు సంబంధించిన పలు సాహిత్య, సాంస్కృతిక, కళా సంఘాల బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, కరీంనగర్**

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు తారక హోటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి పరుశురాం గౌడ్, జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై బిసి మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరల జ్యోతి నరేందర్, జిల్లా బీసీ మహిళ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవస్థానం సరస్వతి సత్తన్నకు శాల్వాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ మహిళా సంఘంలో పలు సామాజిక కార్యక్రమాలు , సావిత్రిబాయి పూలే జయంతి రోజున పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ తోపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించి నటువంటి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరాల జ్యోతి నరేందర్ నేడు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్గా, జిల్లా బీసీ మహిళ ఆర్గ నైజర్ సెక్రెటరీ దేవసాని సరస్వతి సత్తన్న నేడు 38 వ డివిజన్ కార్పొరేటర్గా గెలుపొంది న సందర్భంగా వారికి ఘనంగా సన్మానించారు.



వారు ఇంక ఉన్నత పదవులతో ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించి మహిళా అభ్యుదయానికి ఆదర్శప్రాయంగా నిలవాలని, అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కన్న కృష్ణ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నా రోజు రాకేష్ చారి, యువజన సంఘం అధ్యక్షులు మాదాసు సంజీవ్, జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్, బోయిని ప్రశాంత్, బియ్యని తిరుపతి తోపాటు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఊపిరితిత్తుల వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత ఎక్స్-రే పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఊపిరితిత్తుల వ్యాధుల నివారణ కార్యక్రమం లో భాగంగా ఉచిత



ఎక్స్-రే పరీక్షల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి మాట్లాడుతూ వారానికి మించిన దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, ఛాతీ నొప్పి, దమ్ము వంటి లక్షణాలు ఉన్న వారు తప్పనిసరిగా ఉచిత ఎక్స్-రే పరీక్షలు చేయించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. అలాగే సిగరెట్, మద్యం సేవించే వారు మరియు షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారు కూడా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవేందర్, హెచ్ఈఓ సీతారామయ్య, ఏఎన్ఎంలు తార, తిరుమల, ఆశా వర్కర్లు విజయ, శారద, స్వప్న, డీఈఓలు పురుషోత్తం, రమేష్ పాల్గొన్నారు.

## కరెంట్ సమస్యపై గునుకులకొండాపూర్ సబ్‌స్టేషన్ ముందు ధర్నా

**సూర్య, గన్నేరువరం**

కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో గునుకుల కొండాపూర్ సబ్‌స్టేషన్ ముందు గ్రామ స్థులు ధర్నా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో గునుకులకొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, చీమల కుంటపల్లి సర్పంచ్ జంగిడి ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొల్లు అజయ్ వర్మ మాట్లాడుతూ రెండు రోజులుగా గ్రామంలో విద్యుత్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాగునీరు, పొలాలకు నీరు అందక రైతులు, పశువులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎండల కారణంగా మహిళలు, చిన్నపిల్లలు ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడింద న్నారు. గుండ్లపల్లి నుంచి గునుకులకొండాపూర్ వరకు ఎక్స్‌ప్రెస్ లైన్ ఏర్పాటు చేసి రైతులకు 24 గంటల త్రీఫేస్, సింగిల్ ఫేస్ కరెంట్ వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామ ప్రజలతో కలిసి సబ్‌స్టేషన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చుక్కల లక్ష్మయ్య, చొక్కల మల్లేశం, గుడెల్లి మల్లేశం, బూట్ల సంపత్, దోమటి రాజేందర్, కొంకటి గణేష్, తాళ్లపల్లి రాజయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దారును సన్మానించిన మండల యువజన సంఘాల నాయకులు

**సూర్య - కథలాపూర్**

పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన తహసీల్దారు గుగ్గిళ్ళ రమేష్ గౌడ్ ను జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాగాండ్ల రమేష్ గౌడ్,మండల యువజన సంఘాల అధ్యక్షులు సన్మానించారు. శనివారం తహసీల్దారు కార్యాలయంలో కలిసి ఆయన కు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మండల సంఘం అధ్యక్షుడు కలిగోట రాజం, ఉపాధ్యక్షుడు బాలే నీల కంఠం, గౌడ సంఘం మండల అధ్యక్షుడు బొంగు సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మణ్ గౌడ్, పంజాల సత్యనారాయణ గౌడ్, ఎస్టీ మండల నాయకుడు గుగులోత్ పంతులు నాయక్, పల్లపు అశోక్, సిరిపురం రాకేష్ తదితరులు ఉన్నారు.



## 8వ తేదీన హెచ్పివి వ్యాక్సినేషన్ ప్రారంభం

**సూర్య, కరీంనగర్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ ఎడిషనల్ కలెక్టర్ కార్యాలయంలో గౌరవ



అడిషనల్ కలెక్టర్ అశ్విని కలిసి హెచ్పివి వ్యాక్సిన్ పోస్టర్‌ను ఆవిష్కరించా రు. 14-15 సంవత్సరముల మధ్య వయసు కలిగిన ఆడపిల్లలలో గర్భాశయముఖ ద్వార క్యాన్సర్ నివారణకు వేసే హెచ్పివి వ్యాక్సిన్ ఈ నెల 8 వ, తేదీన ప్రారంభమవుతుందని తెలియజేసినారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సాజిదా, డిప్యూటీ డిఎం హెచ్వో డాక్టర్ రాజగోపాల్, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ సనా జవేరియా, హెల్త్ ఎడ్యుకేటర్ సరస్వతి పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం

**సూర్య, వీణవంక**

తెలంగాణ ఆదర్శ పాఠశాల ఘన్ముకులలో ఘనంగా 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం




నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శోభారాణి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు అన్ని కార్యక్రమాలలో ముందుండాలని సూచించారు. పాఠశాల ప్రధానాచార్యులు మోయిజ్ బేగ్, ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో పొందిన జ్ఞానంతో వివిధ రంగాలలో రాణించాలని, 10వ తరగతి వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. తదుపరి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల విద్యాధికారి శోభారాణిని శాలువాతో పాఠశాల ప్రధానాచార్యులు, ఉపాధ్యాయ బృందం సత్కరించారు. అనంతరం విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆట, పాటలు ఆకట్టుకున్నాయి.

## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**సూర్య, వీణవంక**

వీణవంక గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. రోజువారీ వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కిన గీత కార్మికుడు ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన తాళ్లపెల్లి తిరుపతి గౌడ్ (45) శుక్రవారం మధ్యాహ్నం 4 గంటల సమయంలో కల్లు గీయడానికి తాటిచెట్టు ఎక్కారు. మోకుజారి అదుపు తప్పడంతో



ఆయన ఒక్కసారిగా పైనుండి కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయనకు శరీర భాగాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. తిరుపతి గౌడ్ అత్యంత నిరుపేద కుటుంబానికి చెందినవారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఆధారపడి జీవిస్తున్నారు. ఇంటి పెద్దకు ఇలా జరగడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. గౌడ సంఘం సభ్యులు, బాధితుని కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, ఎక్సైజ్ శాఖ అధికారులకు విన్నపం చేస్తున్నారు. ప్రమాదానికి గురైన గీత కార్మికుడికి ప్రభుత్వం నుండి అందాల్సిన ఎక్స్‌గ్రేషియాను తక్షణమే మంజూరు చేయాలని, వైద్య ఖర్చులకు, కుటుంబ పోషణకు అవసరమైన ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## ప్రజా పాలనలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**

ప్రజా పాలన... ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా శనివారం హుజురాబాద్ మున్సిపల్ పరిధి లోని ఐదు వార్డుల్లో మున్సిపల్



అధికారులు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాను చేపట్టారు. ఈ సందర్భంగా 1,3,6,9,25 వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా చెత్త చెదారాన్ని తొలగించడం, మురికి కాలువలను శుభ్రం చేయడం, మోడల్ చెరువు కట్ట వెంబడి, మెట్లపై వున్నా చెత్త చెదారమును తొలగించారు. మున్సిపల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమాన్ని చైర్ పర్సన్ రొంటాల సుహాసిని సందర్శించి పర్యవేక్షించారు. కాగా ఆయా వార్డుల్లో జరుగుతున్న కార్యక్రమాల్లో వార్డు కౌన్సిలర్లు మేకల స్వరూప, గందె శ్రీనివాస్, బండ సింధూజ, ఇల్లందుల సమ్మయ్య, కొండ ప్రశాంతి, కమీషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, ఆయా వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల, దమ్మయ్యపేట అభివృద్ధి పనులపై కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సమీక్ష

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో, దమ్మయ్య పేట గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపడుతున్న పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం మరియు దమ్మయ్యపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులు, గ్రామపంచాయతీ భవనం, ఆంగన్‌వాడీ కేంద్ర భవనం వంటి అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. డ్రైనేజీలను శుభ్రంగా ఉంచుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, జిల్లా హౌసింగ్ అధికారి ప్రసాద్, కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఎమ్మార్వో, ఎంపిడివో మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యం

**- 22 మంది దేశరాజు పల్లి నిర్వాసితులకు పంపిణీ**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం దేశరాజు పల్లి గ్రామంలో శనివారం డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా 22 మంది భూనిర్వాసితులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ రైల్వే నిర్మాణం కోసం భూమి కోల్పోయిన నిర్వాసితులందరికీ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్క నిర్వాసితునికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇంటి స్థలం తో పాటు ఇల్లును నిర్మించి ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలుకపల్లి దేవమ్మ లచ్చయ్య ఆర్డిఓ మహేశ్వర్ తాసిల్దార్ రాజేశ్వరి ఎంపీడీవో రాజేశ్వరి మాజీ సర్పంచ్ కోల రమేష్ వార్డు సభ్యులు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

**- పాల్గొన్న సీపీ గౌష్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పోలీసు కమిష నరేట్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబ డింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమి షనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి సీపీ ఉపవాస దీక్షను విరమించి, వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి మరియు మత సామరస్యానికి ప్రతీక అని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీతో పాటు టౌన్ ఏసీపీ వెంకటస్వామి, టౌన్ ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సంజీవ్, కుమారస్వామి, శాంతి సంక్షేమ కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం సోదరులు సిబ్బంది పాల్గొని, మతసామరస్యాన్ని చాటారు.



## పారమిత పాఠశాలలో ఘనంగా "త్రింశత్ వైభవం" 30వ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లోని మంకమ్మతోట పారమిత ఉన్నత పాఠశాలలో "త్రింశత్ వైభవం" పేరుతో 30వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బోనాలు, భారతీయ సంప్రదాయ నృత్యాలు, ఆదివాసీ గిరిజన కళా ప్రదర్శనలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు కూడా పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. డా. ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభ, క్రమశిక్షణ, సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు పారమిత పాఠశాల కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, శ్రీకర్, శర్మిష్ట, గోపీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ "పాఠశాలలో ఘనంగా "వీడ్కోలు వేడుకలు"

**- స్టెప్పులతో అదరగొట్టిన విద్యార్థులు.**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాలరావుపేట అల్ఫోర్స్ పాఠశాలలో శనివారం వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు ఏర్పాటు చేసి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి విద్యాసంస్థల అధినేత ఊటుకూరు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తీసుకురావాలని అన్నారు. రాబోయే రోజుల్లో భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, మహిళా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. సమావేశంలో మహిళల సాధికారత, సమాజంలో వారి పాత్రపై వారు మాట్లాడారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు స్వయం సహాయక సంఘాల ప్రోత్సాహం, విద్యా అవకాశాలు, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై చర్చించారు. మహిళలకు సమాన హక్కులు, ఉద్యోగ అవకాశాలు, రాజకీయాల్లో మహిళల ప్రాధాన్యతపై ప్రస్తావించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని నాయకులు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సేవలను గుర్తుచేసుకుంటూ వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, టౌన్ అధ్యక్షురాలు వెలుముల స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, వైస్ ప్రెసిడెంట్ రోజా, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు మడుపు శ్రీదేవి, మండలాల అధ్యక్షురాలు, జిల్లా, పట్టణ కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ మహిళా సోదరీమణులు పాల్గొనడం జరిగింది.



## సివిల్ సర్వీస్‌కి ఎంపికైన సృజనను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ఐటీ మంత్రి మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు సివిల్ సర్వీస్ కు ఎంపికైన గుడెల్లి సృజన తల్లిదండ్రులను ఫోన్ ద్వారా అభినందించారు. గుడెల్లి సృజన జేఎన్టీయూ మంథనిలో 2018లో బి-టెక్ పూర్తి చేసి దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో అఖిల భారత స్థాయిలో 55వ ర్యాంక్ సాధించి విశిష్ట విజయాన్ని సాధించింది. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు సృజనను ప్రత్యేకంగా అభినందిస్తూ ఆమె కృషి, పట్టుదల యువతకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ఆమె మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్ కూడా సృజన తల్లిదండ్రులతో కలిసి ఉన్నారు.

## కరీంనగర్ కమాన్ వద్ద ఆర్టీసీ డ్రైవర్ల 'రేసింగ్'..

**- భయాందోళనలో ప్రయాణికులు!**

**సూర్య కరీంనగర్**



నగరంలోని అత్యంత రద్దీగా ఉండే కమాన్ జంక్షన్ వద్ద శనివారం మధ్యాహ్నం ఆర్టీసీ డ్రైవర్ల అత్యుత్సాహం ప్రయాణికులను బెంబేలెత్తించింది. ఒకరి కంటే ఒకరు ముందు వెళ్లాలనే పోటీ తత్వంతో ఇద్దరు ఆర్టీసీ డ్రైవర్లు బస్సులను అతివేగంగా నడుపుతూ 'రేసింగ్'కు దిగడం స్థానికులను విస్మయానికి గురిచేసింది. ముఖ్యంగా కమాన్ వద్ద ఉండే ప్రమాదకరమైన మూలమలుపుల దగ్గర సైతం వేగం తగ్గించకుండా, ఒకరిని మించి మరొకరు ఓవర్‌టేక్ చేయడానికి ప్రయత్నించడం పెను ప్రమాదానికి దారితీసేలా ఉందని ప్రత్యక్ష సాక్షులు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం వేలాది వాహనాలతో కిక్కిరిసిపోయే ఈ ప్రాంతంలో కమాన్ జంక్షన్ వద్ద ఇలాంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. ఒకరి తర్వాత ఒకరు వెళ్లొచ్చు కదా.. అంటూ స్థానికులు డ్రైవర్ల తీరుపై విరుచుకుపడ్డారు. వరుసగా జరుగుతున్న ఇలాంటి సంఘటనలపై ఆర్టీసీ ఉన్నతాధికారులు దృష్టి సారించాలని, బాధ్యులైన డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# అన్నదాతల చెంతకు రాజన్న నీరు

## - గుడి చెరువు తూము తెరిచిన విప్ ఆది శ్రీనివాస్ - మిడ్ మానేరు నీటి పంపింగ్ కు ముహూర్తం ఖరార్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని రైతాంగానికి సాగునీటి కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం కీలక అడుగు వేసింది. శనివారం పట్టణంలోని చారిత్రాత్మక గుడి చెరువు తూము నుండి పంట పొలాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధికారులతో కలిసి సాగునీటిని విడుదల చేశారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో పంటలు ఎండిపోకుండా ఉండేందుకు మిడ్ మానేరు ప్రాజెక్టు నుండి వెంటనే గుడి చెరువులోకి నీటిని పంపింగ్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. తద్వారా నిరంతరం చెరువు నిండుగా ఉండేలా చూడాలని సూచించారు. ముఖ్యంగా లక్ష్మీపూర్ ప్రాంతంలోని పంట పొలాలకు సాగునీరు అందేలా తూములను క్రమబద్ధీకరించాలని ఆది శ్రీనివాస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నీటి విడుదల వల్ల వందలాది ఎకరాల పంట పొలాలకు జీవం పోసినట్లవుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ చొరవతో సాగునీటి సమస్య పరిష్కారం కావడం పట్ల స్థానికంగా సంతోషం వ్యక్తమవుతోంది.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి

**- అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి.రాజ గౌడ్**

**సూర్య,రాయికల్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి.రాజ గౌడ్ అన్నారు. రాయికల్ మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి.రాజ గౌడ్,మున్సిపల్ చైర్మన్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలు, మౌలిక వసతుల అభివృద్ధి పనులు, డ్రైనేజీ శుభ్రపరిచే పనులు,చెత్త సేకరణ విధానం తదితర అంశాలను అదనపు కలెక్టర్ పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందేలా చర్యలు తీసుకో వాలని,పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అలాగే ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేసి లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు.పట్టణ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగ స్వామ్యాన్ని పెంచాలని, సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికా రులు పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్కై స్కూల్ లో 'మహిళా' సంబరాలు

**- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**సూర్య, వేములవాడ**




వేములవాడ పట్టణంలోని స్థానిక సాయి నగర్‌లోని స్కై స్కూల్‌లో అంతరా జ్తీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. నిత్యం పాఠ్యాంశాల బోధనలో నిమగ్నమై ఉండే మహిళా ఉపాధ్యాయుల కోసం పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక క్రీడా పోటీలను నిర్వహించారు. బోధనలో ఎంతటి నిపుణులో, ఆటల్లోనూ తాము అంతే సాటి అని ఉపాధ్యాయినులు నిరూపించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన పలు క్రీడల్లో వారు ఎంతో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. పని ఒత్తిడిని మర్చిపోయి, చిన్న పిల్లల్లా మారి ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆసరి మహేష్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. కేవలం కుటుంబ పోషణకే పరిమితం కాకుండా, నేడు విద్య, ఉద్యోగ, సేవా రంగాల్లో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతే సమాజ పురోగతికి మూలమని, ప్రతి మహిళా తనలోని శక్తిని గుర్తించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన ఉపాధ్యాయులకు కరస్పాండెంట్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, మేడిపల్లి**



మండల కేంద్రంలోని స్థానిక పిఎన్ ఆర్ గార్డెన్లో శనివారం రోజు మేడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బొంగోని రాజా గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక ఐక్యత, సోదర భావం పెంపొందించుకోవాలని ఆది శ్రీనివాస్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మేడిపల్లి భీమారం రెండు ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యతో పాటు అన్ని వసతులు కల్పించాలి

**- జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి**

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం అల్లీపూర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర వసతి గృహాన్ని జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసారు. వసతి గృహం చుట్టూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అధికారులకు సూచించారు. తప్పనిసరిగా వసతి గృహం ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని,వసతి గృహం ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా విద్యార్థులకు వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, వంటలు గ్యాస్ పొయ్యి మీదనే వండాలని, కూరగాయలు తాజాగా ఉండాలని వంట సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని వంట నిర్వాహకులకు సూచించారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.భోజన వసతుల గురించి విద్యార్థులతో నేరుగా అడిగి తెలుసుకున్నారు.అలాగే ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే క్రమశిక్షణ గల విద్య అవసరమని, విద్యార్థులు అనుకున్న ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్‌లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు.వీరి వెంట డిప్యూటీ సిఈవో నరేష్,ఎంపీడీవో చిరంజీవి,ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక నిధులతో నూతన కాలువ నిర్మాణ పనులు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నూతన మురికి కాలువ నిర్మాణ పనులను సర్పంచ్ పోలు దాసరి వనిత సాయి కుమార్ ప్రారంభించారు. 2023-24 వ సంవత్సరంలో మంజూరైన 15వ సంఘం ఆర్థిక నిధులతో ఈ పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్, ఇరుగురాల రాజు, వేముల సత్యనారాయణ, సోప్పరి సంతోష్ కుమార్, పులి ప్రవళిక, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సాధికారత సాధించే దిశగా ముందుకు సాగాలి

**- చైర్‌పర్సన్ జిందం కళ**

**సూర్య సిరిసిల్ల టౌన్**



నేటి పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, మహిళలు సాధికారత సాధించే దిశగా ముందుకు సాగాలని సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సినారే కళామందిరంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణలో తనదైన పాత్ర పోషిస్తున్న కార్మికులను ఉద్యోగస్తులను,కొత్తగా ఎన్నికైన మహిళా కౌన్సిలర్లను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జిందం కళ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని,నాకు సాధ్యం కాదు అనే మాట విడిచిపెట్టి ప్రతి పనిలో మనం ముందు ఉండాలని పిలుపునిచ్చారు. మహిళలు సాధికారత సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా,వైస్ చైర్మన్ దార్ల సందీప్,కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆడెపు చంద్రకళ,బిజెపి ఫ్లోర్ లీడర్ ఎర్ర వెంకట రాజం,దారుణం అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికి చేరని యువతి... తల్లిదండ్రుల ఫిర్యాదు

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలంలోని రామకిష్టాపూర్ గ్రామానికి చెందిన ఓ యువతి అనుమానాస్పదంగా గల్లంతైన ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన దయ్యాల బక్కయ్య (48) తన కుమార్తె దయ్యాల రుచిత (19) గల్లంతైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు, మార్చి 6న మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో రుచితను పూడూర్ బస్ స్టాండ్ వద్ద ఆమె భర్త ఇంటికి హైదరాబాద్ వెళ్లేందుకు బస్సులో ఎక్కించారు. అయితే ఆ తర్వాత నుంచి ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో పాటు ఇంటికి చేరకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. బంధువుల ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాల్లో వెతికినా యువతి ఆచూకీ లభించలేదు.ఈ ఘటనపై ఎస్ఐ సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**సూర్య, సెంటినరీ కాలనీ**



లయన్స్ క్లబ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో శనివారం సెంటినరీ కాలనీలో మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ సభ్యులు ముల్మూరి శ్రీనివాస్ మాట్లాడుతూ...రంజాన్ పండుగ సర్వమత సమానత్వానికి ప్రతీక.. సెక్యులర్ భావజాలం ప్రజల్లో పెరిగేందుకు ఇలాంటి ఇఫ్తార్ విందులు మరింతగా తోడ్పడతాయన్నారు. రంజాన్‌లో నిర్వహించే కార్యక్రమాలు హిందూ, ముస్లింల ఐక్యతకు తోడ్పడుతాయని తెలుపుతూ రంజాన్ పండుగ విశిష్టత గురించి తెలియజేశారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి, మజీద్ కమిటీ సభ్యులు ఎండి.ముజీబ్, ఎండి.జానీ, రహీముద్దీన్, లైన్ డైరెక్టర్స్ సురేష్, ఆసం తిరుపతి, సురేష్, రవి, మధునయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ ను కలిసిన నూతన తహసీల్దారు

**సూర్య - కథలాపూర్**



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను శనివారం ఆయన నివాసంలో మండల తహసీల్దారు రమేష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాం అందించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు అర్ఐ రవీందర్ ఉన్నారు.

### తారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### - స్త్రీ శక్తి లేకపోతే మానవ మనుగడ లేదు - స్త్రీలు అబలలు కాదు సభలలు అని గుర్తించాలి
### - సర్పంచితో సహా 13 మంది మహిళలల్ని సత్కరించిన ఉపాధ్యాయుడు సత్య ప్రకాష్ రావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లి ఉన్నత పాఠశాలలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాజనవేన స్వరూప, పాఠశాల మహిళా ఉపాధ్యాయినులు నన్నెబోయిన రమా దేవి, జంగపల్లి స్వరూప, అంగన్వాడీ టీచర్లు సుద్దాల శ్రావణి, ఒడ్నాల రాజమణి, ఎఎన్ఎం ఈర్ల (జూపాక) సునీత, ఆశ వర్కర్ మేకల రాధ, అంగన్వాడీ ఆయా బొడ్డుపల్లి వాణి, గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికురాలు ఆముదాల సారమ్మ, మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఎర్రోజుల సరస్వతి, జక్కుల రమాదేవి, నాంపల్లి వనిత, వివో లశెట్టి రవళి, పాఠశాల పారుశుద్ధ కార్మికురాలు జక్కుల రాజేశ్వరి లతో కలిపి 14 మందిని ఘనంగా సన్మాణించినట్లు పాఠశాల ఆంగ్ల భాషోపాధ్యాయుడు కూరపాటి సత్య ప్రకాశ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు స్త్రీలు అబలలు కాదు సభలలు అని, వారు లేకపోతే మానవ మనుగడ లేదని, సకల సృష్టికి వారే ఆధారమని, అందుకే వారిని సదా గౌరవించాలని అలాగే ప్రకాష్ రావు చేస్తున్న ఇలాంటి అద్భుత కార్యక్రమాన్ని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా సత్య ప్రకాష్ రావు మాట్లాడుతూ విద్యారంగంలో విశేష సేవలు అందించడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల వల్ల అంతులేని ఆత్మ సంతృప్తి మిగులుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఆగయ్య, ఎల్లయ్య, రాజమౌళి, రమేష్, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పద్యాల పోటీలల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని

**- దారం సుశీల ట్రస్ట్ ప్రోత్సహించడం అభినందనీయం**
**- మండల విద్యాధికారి సిహెచ్ శ్రీనివాస్ గౌడ్**

**సూర్య ఇల్లంతకుంట**



మండలం లోని కందికట్కూరు ప్రాథమిక పాఠశాల కు చెందిన నక్క అరుష్య నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థిని పద్యాల్లో ప్రథమ స్థానం నిలిచింది.డా.దారం రఘురామన్ ఎండి. కరీంనగర్ వారి తల్లిదండ్రుల పేరు మీద స్థాపించిన దారం సుశీల ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇటీవల నిర్వహించిన తెలుగు పద్యాల పోటీలలో మండల స్థాయిలో అనర్గళంగా ఏకధాటిగా పద్యాలు ఆలపించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని కి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కందికట్కూర్ లొ ఆరుష్యకు దారం సుశీల ట్రస్టు ద్వారా మెడల్, మెమొంటో, కథల పుస్తకాలు, బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి సి హెచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ట్రస్టు ద్వారా వచ్చినటువంటి బహుమతులను చిన్నారికి అందజేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రిజ్వానబేగం, ఉపాధ్యాయులు రమేష్ మాధవి, రవీందర్ పాల్గోన్నారు.

## గిఫ్ట్ ఏ స్మైల్...
## పది విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు పంపిణి

**- పదవ తరగతి విద్యార్థులకు 547 పరీక్ష సామాగ్రి పంపిణీ**

**సూర్య గంభీరావుపేట**

పదవ తరగతి రాయబోతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గిఫ్టే స్మైల్ లో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కానుకగా మండల వ్యాప్తంగా ఉన్న 15 ప్రభుత్వ పాఠశాలల్లోని 547 మంది విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు పరీక్షా ప్యాడ్‌లు పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడీలు లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయం సాధించాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్, పట్టణ అధ్యక్షుడు పెదవేని వెంకట్ యాదవ్ ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి నాయకులు గంధ్యాడపు రాజు లింగం యాదవ్ నాగరాజుగౌడ్ వెంకట స్వామి గౌడ్ బిక్షపతి సందీప్ రాజు బాబు లతో పాటు ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నర్సాపూర్‌లో గ్రామసభ నిర్వహించారు

**-మహిళలకు ఘనంగా సన్మానం**
**- సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్ గౌడ్**

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో శనివారం గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభకు గ్రామ సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్ గౌడ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలోని బోరింగ్‌ల మరమ్మతులు, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే అంగన్వాడి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంగన్వాడి టీచర్లకు సూచనలు ఇచ్చారు.గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలపై గ్రామసభలో చర్చించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా గ్రామసభలో వార్డు సభ్యులు మహిళకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కూలీలు ఆరోగ్య జాగ్రత్త పాటించాలి

**- గ్లూకోస్, మందులు పంపిణీ**
**- సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్ గౌడ్**

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే నేపథ్యంలో కూలీలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పనులు చేయాలని అధికారులు సూచించారు. పని సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తాగునీరు ఎక్కువగా తీసుకోవడం, అవసరమైనప్పుడు విరామాలు తీసుకోవడం వంటి విషయాలను కూలీలకు వివరించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు, గ్లూకోస్, టాబ్లెట్లు పంపిణీ చేశారు. ఎండ తీవ్రతలో పని చేసే కూలీలు ఆరోగ్యంగా ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్ గౌడ్, ఉప సర్పంచ్ గోశిక రవి, పంచాయతీ కార్యదర్శి, ఏపీవో సదానందం, వార్డ్ సభ్యులు, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- ముస్తఫానగర్ సర్పంచ్ బండ సుకన్య**

**సూర్య గంభీరావుపేట**




అంగన్ వాడి కేంద్రంలో అందే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బండ సుకన్య సూచించారు. గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలోని అంగన్ వాడి కేంద్రాన్ని శనివారం పరిశీలించారు. కేంద్రంలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రతి చిన్నారిని అంగన్ వాడి కేంంద్రంలో చదివించాలని గ్రామస్తులను కోరారు. గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఇంచార్జి టీచర్ తుమ్మల రేఖకు సూచించారు.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సివంది దేవేందర్ వార్డ్ సభ్యులు కృష్ణ కాంత్ యాదవ్ కార్యదర్శి దయాకర్ నాయకులు బండ దేవయ్య ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో పర్యటించిన సిఅండ్ఎండి జ్యోతి బుద్ధ ప్రకాష్

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ సిఅండ్ఎండి జ్యోతి బుద్ధ ప్రకాష్ శనివారం కొత్తగూడెం లో పర్యటించారు. సిఅండ్ఎండి జ్యోతి బుద్ధ ప్రకాష్‌కి ఏరియా జీఎం శాలెం రాజు, ఇతర ఉన్నతాధికారులు బోకే అందించి స్వాగతం పలికారు. వికెసిఏంలో బొగ్గు ఉత్పత్తిని జెండా ఊపి సిఅండ్ఎండి జ్యోతి బుద్ధ ప్రకాష్ ప్రారంభించారు. అనంతరం ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుంచి సందర్శించి అక్కడ జరుగుతున్న ఓబీ పనులను పరిశీలించారు. పివికె-5బి అండర్ గ్రౌండ్ మైన్ ను సందర్శించారు. అనంతరం బొగ్గు ఉత్పత్తి పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఆపరేషన్ ఎల్.వి. సూర్యనారాయణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పి అండ్ పి), మోకాళ్ళ తిరుమల రావు(ఈఅండ్ఏం), కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఏం. శాలెం రాజు, ఎస్ఓటు జీఎం కోటి రెడ్డి, వికె సిఏం పిఓ నరసింహారావు, పివికె మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్, ఏజెంట్ రామ్ బర్స్ మెతా, సివిల్ ఎజిఎం రామకృష్ణ, డిజిఎం(పర్సనల్) మోహన్ రావు, కొత్తగూడెం ఏరియా ఇతర ఉన్నతాధికారులు, యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ సాధనకు కదిలిన రాజన్న సిరిసిల్ల 2003 డిఎస్సిఉపాధ్యాయులు

**సూర్య చందుర్తి**




కొత్త పెన్షన్ లోకి నెట్టి వేయబడి 20 సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రభుత్వానికి విన్నవించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2003 డిఎస్సి ఉపాధ్యాయులు 3000 మందికి పైగా ఇందిరాపార్క్ హైదరాబాద్లో శనివారం మహా విజ్ఞాపన సభను నిర్వహించడం జరిగింది ఇట్టి మహా విజ్ఞాపన సభకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి పెద్ద ఎత్తున 2003 డిఎస్సి ఉపాధ్యాయులు వందమందికి పైగా తరలి వెళ్లి ఆ విజ్ఞాపన సభలో పాల్గొని ఉపాధ్యాయుల ఐక్యతను, పాత పెన్షన్ ఆవశ్యకత పట్ల, ఉన్నటువంటి పట్టుదలను తెలియజేశారు.2004 సెప్టెంబర్ 1లోపు నోటిఫికేషన్, రాత పరీక్షలు, ఫలితాలు విడుదల చేసినప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నియామక ప్రక్రియ ఆలస్యం కాబడి కొత్త పెన్షన్ విధానం లోకి బలవంతంగా నెట్టి వేయబడ్డామని,కేంద్ర ప్రభుత్వ మెమో నం 57/4,57/5 తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని వెంటనే 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరానున్నట్లు చందుర్తి మండల ఉపాధ్యాయులు అన్నారు. హైదరాబాదులో జరిగిన మహా విజ్ఞాపన సభ లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి కన్వీనర్ ఎడ్ల కిషన్,కోశాధికారి వంగ తిరుపతి, కో కన్వీనర్లు అంబటి శంకర్, గుర్రం మల్లారెడ్డి, మధుసూదన్, పులి రాంగోపాల్, మల్లి ఖార్జున్, శ్రీనివాస్ సంధ్య, పద్మ, భాగ్యలక్ష్మి స్వరాజ్యలక్ష్మి మో వారు పాల్గొన్నారు.

# విజ్డం హై స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య,రాయికల్**

పట్టణం లోని విజ్డం ఉన్నత పాఠశాలలో శని వారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు సమాజంలో మహిళలు,ఆడపిల్లలు ఎదురుకుంటున్న సమస్యలు వివిధ రకాల వేషధారణలతో, నృత్యాలతో కళ్ళకు కట్టినట్టు చూపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయికల్ మున్సిపల్ నూతన రెండవ కార్యవర్గం హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ,మహిళా సాధికారతే లక్ష్యంగా ఉన్న మన దేశంలో మన రాయికల్ మున్సిపాలిటీ లో 12 కౌన్సిలర్ స్థానాల్లో 7 మంది మహిళలు ఉండడం నిజమైన మహిళా సాధికారత అని,ప్రతి మగవారి విజయం వెనుక మహిళ ఉంటుందనేది నా నిజజీవిత అనుభవమని,మహిళల గౌరవం, సమానత్వం హక్కులను కాపాడటం మనందరి బాధ్యత అని,మహిళలు




కుటుంబానికి,సమాజానికి పునాది అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కటుకం రవి మాట్లాడుతూ తన చిన్నతనం నుండి ఎన్నో కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ఇప్పుడు ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని,తన ఒడిదుడుకుల జీవిత ప్రయాణం లో తన భాగస్వామి పాత్ర అనిర్వచనీయమని అన్నారు.వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి మహిళ వార్డు కౌన్సిలర్ లు తోపారపు ప్రశాంతి, కూనారపు మానస భూమేష్,వేముల మౌనిక రాము, ఎలిగేటి లతిక అనిల్, బత్తిని మహేశ్వరి నాగరాజు,మచ్చ గంగ లక్ష్మీలు పాల్గొని వారి జీవితాల్లో మహిళలు గా ఎదురుకున్న సమస్యలు,వాటిని అధిగమించే సూచనలు, విద్యార్థులు వారి జీవితాల్లో నిర్దేశించుకోవాల్సిన లక్ష్యాలను గురించి వివరించారు.ప్రత్యేక అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య నిపుణురాలు డాక్టర్ శ్వేత చొల్లంకి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత పాఠశాలలోనే మీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాకారం కోసం ప్రయత్నం చేయాలన్నారు. చిన్న బెల్లాల్ సర్పంచ్ బొంతల లక్ష్మి భూమన్న పాల్గొని మహిళల యొక్క గొప్పతనం ఉదయం నుండి రాత్రి వరకు వారు పడే కష్టాలను గురించి వివరించారు. మున్సిపల్ కౌన్సిలర్ లను,మహిళా ఉపాధ్యాయులను, కర్మచారినుల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి,వార్డ్ కౌన్సిలర్లు భూక్య రాకేష్ నాయక్,పుర్రె శ్రీధర్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వృద్ధుల పోషణ విస్మరిస్తే జైలుకే

**- జగిత్యాల ఆర్డీవో పి. మధు సూదన్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వృద్ధ తల్లి దండ్రుల పోషణ విస్మరించి, వేధింపులకు గురిచేస్తే వారి వారసులకు జైలు శిక్ష విధిస్తామని జగిత్యాల డివిజన్ వయో వృద్ధుల సంరక్షణ ట్రిబ్యునల్ చైర్మన్, ఆర్డీవో పి. మధు సూదన్ హెచ్చరించారు. శనివారం వయో వృద్ధుల సంరక్షణ చట్టం కింద వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆర్డీవో మధుసూదన్ వెల్గటూర్ మండలం జగదేవ్ పేటకు చెందిన బద్దం అనంత రెడ్డి, అదే మండలం ముక్కట్రావ్ పేటకు చెందిన అయిండ్ల లచ్చయ్య, పెగడపల్లి మండలం నంచర్ల గ్రామానికి చెందిన రాగి లింగయ్య, కొడిమ్యాల మండలం ఆరెపెల్లి గ్రామానికి చెందిన గాదె మల్లేశం, జగిత్యాల మండలం తిప్పన్న పేట గ్రామానికి చెందిన సుద్దాల రాయబోసు ల కొడుకులు, కూతుర్లు, కోడళ్ళను విచారించారు.సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వృద్ధ తల్లి దండ్రుల పక్షాన వాదనలు వినిపిస్తూ న్యాయం చేయాలని కోరారు.విచారణకు హాజరు కానివారిపై సైతం చట్టరీత్యా చర్యలకు ఆర్డీవో నోటీసులు జారీచేశారు. విచారణల్లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కౌన్సిలింగ్ అసిస్టెంట్ గౌరి శెట్టి విశ్వనాథం,ఎఫ్. ఆర్. వో. కొండయ్య, సెక్షన్ సీనియర్ సహాయకులు పద్మజ లు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ముందుందాం

**సూర్య మేడిపల్లి /భీమారం**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ప్రభుత్వ కార్యాలయాలు శుభ్రంగా ఉంచాలని ఓడ్యాడ్ గ్రామ ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి సెంటర్లలో శనివారం రోజు శ్రమదానం కార్యక్రమాన్ని ఓడ్యాడ్ గ్రామ సర్పంచ్ బొమ్మన ప్రశాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వలన గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. పరిశుభ్రత గ్రామం లోని ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాకేష్, ఉపాధ్యాయులు, వివో ప్రమోద్, కారోబార్ గంగ నరసయ్య, అంగన్వాడీ టీచర్ లు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడిలో ఆరోగ్య రక్ష కమిటీ ఏర్పాటు

**సూర్య బోయినపల్లి**



మండలం మానువాడ అంగన్వాడి కేంద్రంలో శనివారం ఆరోగ్య రక్ష కమిటీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీలో పిల్లల ఆరోగ్యం పోషణ తల్లుల ఆరోగ్యం పోషక ఆహారం పై శ్రద్ధ వహించాలని తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవర్ధన్, వివోఏలు ,కార్యదర్శి, అంగన్వాడి టీచర్, మహిళలు, తల్లులు, గర్భవతులు ,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే దాము సేవలు చిరస్మరణీయం

**- నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు**

**సూర్య మెట్పల్లి**



మెట్పల్లి మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకట రమణ రెడ్డి (దాము) ప్రజాక్షేత్రంలో అందించిన సేవలు చిరస్మరణీయమని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు అన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకట రమణ రెడ్డి జయంతి సందర్భంగా పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా దాము ఎనలేని సేవలను అందించారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేండ్ల రాజన్న, గడ్డం శివారెడ్డి, గడ్డం రాజారెడ్డి, కొండ్లేపు శ్రీనివాస్, వేముల రవి, తోకల సత్యనారాయణ, అశోక్, న్యాయవాది మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్య అవగాహన

**- బిఆర్బీఎస్ కే కోరుట్ల బృందం - బి.టి.జి.ఎం.ఆర్.ఎస్.జే.సి**

**సూర్య కోరుట్ల**



(BTGMRSJC) కోరుట్ల బాయ్స్-1 ను సందర్శించి విద్యార్థుల కోసం ప్రత్యేక ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో టెలిమానాస్ సేవలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మానసిక ఆరో గ్యాన్ని మెరుగుపరచేందుకు ఒత్తిడి నిర్వహణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆర్బీఎస్కే కోరుట్ల వైద్యాధికారి డాక్టర్ రాధా రాణి, ఫార్మసిస్ట్ డి. భార్గవి, ఏఎన్ ఎం. నిరోష విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచన లు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ జె. రాములు, స్టాఫ్ నర్సు శ్రీ ఎండి ఖాజా అసీరుద్దీన్, ఇన్చార్జి శ్రీ శంకర్తో పాటు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్టేట్ ఫైనాన్స్ నిధులు మంజూరు చేయాలని ఎంపిడివో కు సర్పంచుల వినతి

**సూర్య - కథలాపూర్**



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్టేట్ ఫైనాన్స్ నిధులు విడుదల చేయాలని శనివారం సర్పంచులు ఎంపిడివో శంకర్ కు వినతి పత్రం అందజేశారు. గతంలో స్టేట్ ఫైనాన్స్ నిధులు నుండి గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించినట్లే ఇపుడు కూడా అదేవిధంగా చెల్లించేలా మార్గదర్శకాలు చేయాలని డిమాండ్ చేశారు.మిషన్ భగీరథ నీళ్ళను సక్రమంగా ప్రజలకు అందించాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచులు నాగం భూమయ్య, బద్దం మహేందర్ రెడ్డి, వేముల లక్ష్మి - గంగా రాజం, రామెల్ల రమేష్, బూపెల్లి రాజగంగారాం, సంబ నవీన్ తదితరులు అన్నారు.

# పదవ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**- మండల విద్యాధికారి నరేష్**

**సూర్య కోరుట్ల రూరల్**




మండలంలోని అర్బన్ మరియు రూరల్ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలలో చదివే విద్యార్థుల కోసం తెలంగాణ విద్యాశాఖ ఈ సంవత్సరం మార్చి ఏప్రిల్లో నిర్వహించే పదవ తరగతి పరీక్షల కోసం 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పరీక్షలు తేదీ 14-03-2026 నుండి ప్రారంభమై 13-04-2026 వరకు జరుగును. ఈ పరీక్షలకు మొత్తం 1684 మంది విద్యార్థులు హాజరవుచున్నారు. 8 పరీక్ష కేంద్రాలకు గాను ఎనిమిది మంది చీఫ్ సూపర్డెంట్లు, 8 మంది డిపార్ట్మెంటల్ అధికారులను మరియు ఇద్దరూ వెహికల్ ఇన్చార్జిలను మరియు ఇద్దరు కస్టోడియన్స్ పోలీస్ స్టేషన్లో~ఋబవర్ఱశీఅ పేపర్లు భద్రపరుచుటకు నియమించడం జరిగింది. 8 పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు ఫర్నిచర్, ఫ్యాన్స్, ట్యూబ్ లైట్లు మరియు మూత్రశాలలు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.సి ఎస్ డీవో, ల వివరములు పట్టికలో పేర్కొన్నారు అని మండల విద్యాధికారి గంగుల నరేషం పత్రికా ప్రకటనలో తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**- మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి**

**సూర్య మెట్పల్లి**



మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని,మున్సిపల్ కార్యాలయంలో మహిళా ఉద్యోగుల, కార్మికుల సేవలు వెలకట్టలేనివి అని మున్సి పల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అన్నారు. శనివారం మహిళా దినో త్సవం సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో, మెప్మా ఆధ్వ ర్యంలో రేగుంట లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మహిళా ఉద్యోగులను, కార్మికులను, మెప్మా సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్ర మంలో వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మేనేజర్ వెంకట లక్ష్మి, డి ఈ ఈ నాగేశ్వర్ రావు, టిపిఓ రాజేంద్ర ప్రసాద్, జె ఏ ఓ రమేష్, ఆర్ ఓ మీర్జా అజ్మతుల్లా బేగ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులుఉత్తీర్ణత సాధించడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

**- మండల విద్యాధికారి**

**సూర్య ఎండపల్లి**



జగిత్యాల జిల్లా కలెక్టర్ జయాభవ విజయీభవ 2.0 కార్యక్రమంలో భాగంగా ఎండపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల విద్యాధికారి, సముద్రాల హరికృష్ణ పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశం నిర్వహించగా విద్యార్థుల తల్లిదండ్రులు 36/43 మంది హాజరైనారు. విద్యార్థినీ విద్యార్థుల ఉత్తీర్ణత సాధించడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, పిల్లల పదవ తరగతి పరీక్షలు ముగిసే వరకు వారికి ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని వారిపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల విద్యాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల హరికృష్ణ తల్లిదండ్రులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ మారం సునీత, జలంధర్ రెడ్డి, షెడ్యూల్ కులాల వసతిగృహం అధికారి మహమ్మద్ అఫ్సర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# టైర్లకు నిప్పంటించిన అగంతకుడు

**సూర్య హుజూరాబాద్**

హుజూరాబాద్ పట్టణంలోని వరంగల్ రోడ్ లో శ్రీ భవ్య టైర్స్ షాప్ ముందున్న టైర్లను శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని అగంతకుడు నిప్పంటించాడు. అటుగా వెళుతున్న వ్యక్తులు చూసి టైర్ షాప్ యజమాని రవీందర్ కు తెలియజేయగా తను ఫైర్ సిబ్బంది సహాయంతో మంటలను ఆర్పారు. కాగా ఈ సంఘటనలో తనకు రెండు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని రవీందర్ తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు దర్యాప్తు చేస్తున్నారు.

# విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు "అంతర్జాతీయ మహిళా దినోత్సవ" వేడుకలు




**సూర్య,రాయికల్**
రాయికల్ పట్టణం లోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినులందరూ మహిళల ప్రత్యేకమైన పాటతో నృత్యాలు చేసి చూపరులను ఆకట్టుకున్నారు. పాఠశాల యాజమాన్యం వారు మహిళ ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి, ప్రత్యేకమైన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ మార్చి 8న, ప్రపంచవ్యాప్తంగా మహిళలందరి అద్భుతమైన విజయాలను,వారి కృషిని,వారి త్యాగాలను గుర్తించడానికి ఈ వేడుకలను జరుపుకుంటామని తెలిపారు. సమాజంలో, కుటుంబంలో,దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర అమూల్యమైనదని,పురాతన కాలం నుండి ఆధునిక కాలం వరకు,మహిళలు ధైర్యం,నిశ్చయంతో తమను తాము నిరూపించుకున్నారన్నారు.నాయకులుగా, శాస్త్రవేత్తలుగా, ఉపాధ్యాయులుగా,వైద్యులుగా క్రీడాకారులుగా ప్రతి రంగంలో మహిళలు రాణిస్తున్నారన్నారు. మహిళలకు విద్యను,తగిన అవకాశాలను కల్పించడం అంటే దేశాభివృద్ధికి బాటలు వేయడమేనని,స్త్రీల పట్ల ఇంకా కొనసాగుతున్న అసమానత,వివక్షపై అవగాహన కల్పించాలన్నారు. మహిళా సాధికారత అంటే వారికి నిర్ణయాధికారం ఇవ్వడం,వారి హక్కులను గౌరవించడం అన్నారు.మన జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషించిన మహిళలకు (తల్లులు, ఉపాధ్యాయులు, సోదరీమణులు) హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని,ప్రతి ఒక్కరూ లింగ సమానత్వం కోసం నిలబడాలని,మహిళా శక్తిని గౌరవించాలని కోరుకుంటున్నాను అన్నారు.నారీ శక్తిని గౌరవిద్దాం – సమానత్వాన్ని సాధిద్దాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత ,విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్,రంజిత్, అఫ్సర్, వెంకటేష్, షారు,సంజన,రజిత,స్రవంతి, మంజుల, మమత, సాయి హర్ష,అనూష,నిహారిక,కవిత పాల్గొన్నారు.

# ప్రజల ఉపాధి స్థితిగతుల పై సర్వే

**సూర్య మెట్‌పల్లి**



జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహిస్తున్న సర్వేల్లో భాగంగా పట్టణంలో గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై మొదట సాధా రణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ట్యాబ్ ద్వారా పట్టణంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి, మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని ఆయన తెలిపారు .తొలి విడతలో కుటుంబ యజమాని పేరు సభ్యులు వారి విద్యా అర్హతల గురించి చదువు మానేసిన ఉన్నత చదువులు వృత్తివిద్య కోర్సులు ఉద్యోగం స్వయం ఉపాధి వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో ఎన్ని గంటలు పని చేశారో ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళ ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషన ర్ హెచ్.ఎం .స్పందన మున్సిపల్ మేనేజర్ ఎస్. వెంకట లక్ష్మి, ఎంపీ ఎస్ఓ గంగారెడ్డి,మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్ మాదారపు ప్రగతి, ముద్దం రచన, బిల్ కలెక్టర్స్ పటేరి ధర్మేందర్, కుంట నిఖిల్, పాలెపు స్వప్న, మార్గం రాకేష్ మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది ఆర్పీలు గుజ్జేటి సరోజ, సుద్దాల అమల, జంగం స్వప్న మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జేఎన్టీయూ కళాశాలలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు

**సూర్య కొడిమ్యాల**




జేఎన్టీయూ ఇంజనీ రింగ్ కళాశాలలో మహిళల భద్రతపై అవగాహన కల్పిం చేందుకు "స్టాండ్ ఫర్ హర్" కార్యక్ర మాన్ని కళాశాల జెఎన్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్యాల సీఐ నీలం రవి, కొడిమ్యాల ఎస్ఐ సందీప్ హాజరై విద్యార్థినులకు పలు సూ చనలు చేశారు.ఈ సందర్భంగా సీఐ నీలం రవి మాట్లాడుతూ మహిళల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఎలా ంటి ప్రమాదం ఎదురైనా లేదా ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నా వెంటనే 100 నంబర్‌కు డయల్ చేసి పోలీసుల సహాయం కోరాలని సూచించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు తక్షణమే స్పందించి సహాయం అందిస్తారని చెప్పారు.అలాగే మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు లేదా సమాచారం పంచుకోవడం వల్ల సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. రాత్రి వేళల్లో మొబైల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించుకోవడం మంచిదని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కే. శ్రీనివాస్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ అండ్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సెల్ సభ్యురాలు శ్రీమతి ఎం. తిరుపతమ్మ, వివిధ విభాగాధిపతులు, హాస్టల్ మేనేజర్, మహిళా సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీజేపీ శ్రేణుల నిరసన

**- తాసిల్దార్ కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన**
**- తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత**
**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

**సూర్య గంభీరావుపేట**



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ డిమాండ్ చేశారు. శనివారం గంభీరావుపేట తహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి స్థానిక నాయకులతో కలిసిబైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తహసిల్దార్ మారుతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోడే రమేష్ మాట్లాడుతూ... హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ ఏర్పడి 28 నెలలు గడుస్తున్న మూడు పంటలకు రైతు భరోసా ఇవ్వలేదని,ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. వెంటనే రైతు భరోసా విడుదల చేయాలని, పెన్షన్ పెంపు, నిరుద్యోగ భృతి, గ్యాస్ సబ్సిడీ, రుణమాఫీ, గృహజ్యోతి లాంటి పథకాలు వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తొట్ల మల్లేష్ యాదవ్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వాజీదు హుస్సేన్, మలుపల్లె సర్పంచ్ పొన్నాల మహేష్ నాయకులు నర్సింలు మోహన్ స్వామి కృష్ణకాంత్ యాదవ్ డాక్టర్ సత్యనారాయణ బండ దేవయ్య లింగం అంజన్ రావు శ్రీనివాస్ దేవేందర్ యాదవ్ ఎల్లం శ్రీనివాస్ నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# డా. బి.ఎన్. రావు సేవలు అభినందనీయం

**- సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో డా. బి.ఎన్. రావు ఫౌండేషన్ సౌజన్యంతో, అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గుండె, నరాల సంబంధిత సమస్యలు, షుగర్ వంటి వ్యాధులకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల సహకారంతో గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న డా. బి.ఎన్. రావు సేవలు అభినందనీయమని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 400 మంది పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు డా. బి.ఎన్. రావు, ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిలువరి నారాయణ గౌడ్, ఫౌండేషన్ సభ్యులు సదానందం, వార్డు సభ్యులు రాపర్తి నర్సింగరావు, ఈవో వంశివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు యువతకు వ్యకిత్వ వికాసం పెంపొందిస్తాయి

**- బిఆరెఎస్ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు**

**సూర్య గంగాధర**



క్రిడల ద్వారా యువతలో శరీరక దారుడ్యంతో వ్యకత్వ వికాసన్ని పెంపోందిస్తుందని బిఆరెస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.ఎడ్ల అనిల్ – అనుష్ ఆధ్వర్యంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో గంగాధరలో విజేతలకు బహుమతులు అందించారు. భాగంగా 90 జట్లు పాల్గొనగ శనివారం తుది పోరు ఫైనల్ మ్యాచ్ కి మాల్యాల,రెండవ బహుమతి గంగాధర క్రికెట్ అసోసియేషన్,మూడవ బహుమతి శ్రీహరి సోల్జర్స్, నాలుగవ బహుమతి రామడుగు రాయల్స్ నిలిచారు .ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ గారు,చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సంకే రవి శంకర్ గారు,కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గారు,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జి వి రామకృష్ణ గారు ,వీర్ల వెంకటేశ్వర్లు , మాజీ గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తాగూర్ క్రీడాకారులు,పార్టీనాయకులు,ప్రజాప్రతినిధులు,ప్రేక్షకులు ,క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కలముల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్యపల్లి, సిర్సపల్లి, జూపాక, రాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శనివారం తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో కలముల పంపిణీ కార్యక్రమం జరిగింది. పదవ తరగతి పరీక్షలో మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్, న్యాయవాది జక్కుల శ్రీనివాస్, యోగ మాస్టర్ దేవనూరి శ్రీనివాస్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ క్యాంపులతో గ్రామీణ పరిస్థితుల పట్ల అవగాహన

**- సర్పంచ్ ముషం సంగీత**

**సూర్య, హుజురాబాద్ రూరల్**




విద్యార్థులకు కళాశాలలో చదువు లభిస్తుండడంతో పాటు ఎన్ఎస్ఎస్ క్యాంపుల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల పరిస్థితుల పట్ల అవగాహన పెరుగుతుందని హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామ సర్పంచ్ ముషం సంగీత అన్నారు. శనివారం హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామానికి వచ్చిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అన్ని రకాల సౌకర్యాలు అందిస్తామన్నారు. అనంతరం జమ్మికుంట కేవీకే కో ఆర్డినేటర్ నీలం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని అన్నారు. తర్వాత ఇది జీవితంలో చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా దేవి, హైస్కూల్ హెడ్ మాస్టర్ ప్రదీప్, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ రజిత, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ సరళ, పలువురు అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడిలో అందిస్తున్న పోషక ఆహారం సద్వినియోగం చేసుకోవాలి

**- సర్పంచ్ ఏనుగుల కనకయ్య**

**సూర్య బోయినపల్లి.**



మండలంలోని విలాసాగర్ ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్ లో శనివారం 11 మందితో కూడిన ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీని సర్పంచ్ ఏనుగుల కనకయ్య గ్రామ పంచాయతీ కార్యదర్శి తల్లుల సమక్షంలో ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. తల్లులు గర్భవతులు అంగన్వాడిలో అందిస్తున్న పోషక ఆహారం తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, మహిళలు గర్భవతులు తల్లులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రిచిత్తశుద్ధితో గౌరవెల్లి ప్రాజెక్టు నీరందించాలని డిమాండ్

**- మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్**



**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం,।మంత్రి పొన్నం ప్రభాకర్ పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయాలని, పక్షపాత వైఖరి మానుకొని చిత్తశుద్ధితో గౌరవెల్లి ప్రాజెక్టు నుండి రైతులకు సాగు నీరు అందించాలని, అభివృద్ధి కోసం పూర్తి స్థాయిలో సహకరిస్తామని హుస్నాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎన్నికల్లో ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ అరకొర పనులు చేసి ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. చిగురుమామిడి, సైదాపూర్ మండలాలకు తోటపల్లి రిజర్వాయర్ ద్వారా 23 వేల ఎకరాల కు సాగునీరు అందించామని అన్నారు. ప్రతిపక్ష నాయకుడు సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి సైతం గోదావరి జలాలను చూసి సొంత గ్రామం రేకొండలో సంతోషం వ్యక్తం చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో తప్ప చేతుల్లో పనులు లేవని ఎద్దేవా చేశారు. పార్టీ గుర్తులకు అతీతంగా ప్రజలతో ఎన్నుకోబడిన సర్పంచ్లకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఇవ్వాల్సిన అవసరం ఉందని, కేవలం కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారికి మాత్రమే గ్రామాల్లో నిధులు మంజూరు చేయడం ఏంటని మంత్రిని ప్రశ్నించారు. నిధులు మంజూరు చేయని సర్పంచులు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడలేదా అని ప్రశ్నించారు. ఆ గ్రామాలు నియోజకవర్గంలో లేవా అని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు ఎక్కువ గెలిచారని అన్నారు.పాత బిల్లులు ఇవ్వకుండా పనులు ఎట్లా చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ వారికి తప్ప మిగతా వారికి పనులు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గత ఎమ్మెల్యేలు ఇలాంటి విధంగా వ్యవహరించ లేదని అన్నారు. బాధ్యతను విస్మరిస్తే ధర్నాలు, ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో చిగురుమామిడి, సైదాపూర్ మండలా లకు సాగునీరు అందించామని చెరువులు, కుంటలు నింపి రైతుల పంటలు దిగుబడి అధికంగా వచ్చేలా కృషి చేశామన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరు అందించామన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా కెనాల్ ద్వారా పంటలకు సాగునీరు అందించామన్నారు. మెంతా తుఫాన్ తో నష్టపోయిన రైతుల సమస్యలు పరిష్కరిస్తామని నియోజకవర్గంలో సీఎంను తీసుకువచ్చి నష్టపరిహారం అందిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతుల సమస్యలను మంత్రి మరిచిపోయారని ఎద్దేవా చేశారు. రైతులను ఆదుకోవాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందన్నారు. 24 గంటల కరెంట్ సరఫరా గత ప్రభుత్వంలో ఉండేదని, దాంతో పంటల సాగు దిగుబడి పెరిగింద న్నారు. ప్రస్తుతం కరెంటు ఇబ్బందులు ఎదుర్కొని రైతులు గందరగోల పరిస్థితిలో ఉన్నారన్నారు. రైతులకు సరిపడా విద్యుత్ అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతులకు సరిపడా యూరియాను అందించడంలో ప్రభుత్వం చేతులెత్తేసిందని, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. చెప్పులు లైన్లో పెట్టాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్యేగా పనిచేసిన నేను సమస్యలపై ప్రశ్నించడం అతని పనితీరుకు నిదర్శనం అన్నారు. బిఆర్ఎస్ పాలనలో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసినప్పటికీ కాంగ్రెస్ నాయకులు కేసులు వేసి పనులను అడ్డుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. మంత్రిగా ఉండి గౌరవెల్లి ప్రాజెక్టు నీరు ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. ఎంపీగా ఉండి ఏమి చేయలేదని, మాటలకే పరిమితం అవుతూ మోటార్ సైకిల్ పై గట్టుపై తిరగడమేనా అని ప్రశ్నించారు. నీటి ఇబ్బందిని పరిష్కరించలేని ఎడల మంత్రి చేతగానితనమే అని ప్రజలు భావిస్తారని అన్నారు. హైదరాబాద్ కు ఇన్చార్జి మంత్రిగా పరిమితమేనా లేక నియోజకవర్గం అభివృద్ధి ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. పెండింగ్లో ఉన్న కుల సంఘాల భవన నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని, ప్రజా పాలన పేరుతో 99 రోజుల కార్యక్రమాన్ని వివక్ష లేకుండా ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రధాని కావాలని కోరుకుంటున్నానని, మైదానం విడిచిపెట్టి సాము చేయకండని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ,మాజీ అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, సింగిల్ విండో మాజీ చైర్మన్ జంగా రమణారెడ్డి, ఆర్బీఎస్ మండల మాజీ అధ్యక్షుడు పెనుకుల తిరుపతి, సాంబారి కొమురయ్య, సర్పంచ్లు ఆకవరం భవాని, సన్నీల కవిత, సాంబారి భారతమ్మ, ఒంటెల కిషన్ రెడ్డి, బోయిని రమేష్, నాయకులు కర్వేద మహేందర్ రెడ్డి, పెసరి రాజేశం,మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, బీసీ సెల్ అధ్యక్షులు అనుమాన సత్యనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరం శివప్రసాద్, కత్తుల రమేష్, యాల జనార్ధన్ రెడ్డి, బుర్ర తిరుపతి, మాజీ సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్, సన్నీల వెంకటేశం, జక్కుల రవి, కానుగంటి భూమిరెడ్డి, ఉప సర్పంచ్ కాశ బోయిన విజయలక్ష్మి, రాజు, మహంకాళి కొమురయ్య, శ్యామకూర సంపత్ రెడ్డి, నాగేల్లి రాజిరెడ్డి, చెరుకు సంజీవ్ కుమార్, మారేళ్ళ కొమురయ్య , దొనపాటి కృష్ణారెడ్డి , లక్ష్మణ్,వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## మరణించిన మిత్రుడి కుటుంబానికి రూ. 2.7 లక్షల ఆర్థిక సాయం

**సూర్య, వీణవంక**



ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకుని తమ ఉదారతను చాటుకున్నారు కొందరు పూర్వ విద్యార్థులు. ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన హుజురాబాద్ మండలం బేతిగల్ గ్రామానికి చెందిన ఎలవేని రాజేందర్ కుటుంబానికి, ఆయన క్లాస్‌మేట్స్ అండగా నిలిచారు. ?వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో రాజేందర్‌తో కలిసి చదువుకున్న మిత్రులంతా ఏకమై, సుమారు రూ. 2,70,000 విరాళాన్ని సేకరించారు. రాజేందర్ మరణంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆయన భార్య, ఇద్దరు పిల్లలు, వృద్ధులైన తల్లిదండ్రుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ మొత్తాన్ని అందించారు. సేకరించిన నగదును రాజేందర్ కుటుంబ సభ్యుల పేరిట కరీంనగర్ జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. తద్వారా వచ్చే వడ్డీ వారి కుటుంబ అవసరాలకు, పిల్లల చదువులకు ఆసరాగా నిలుస్తుందని మిత్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ మిత్రులు నామోజు రమణాచారి, ముంద్రాతి చిరంజీవి, కుసుమ నవీన్, పార్లపల్లి నాగేంద్రలతో పాటు రాజేందర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తోటి స్నేహితుడి కుటుంబం రోడ్డున పడకూడదనే ఉద్దేశంతో క్లాస్‌మేట్స్ అందరూ చేసిన ఈ కృషి స్థానికంగా పలువురి ప్రశంసలు అందుకుంటోంది.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికపై గ్రామసభ

**- ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా**

**-సర్పంచ్ సిద్ధ తిరుపతి**

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని రాములపల్లి గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ సిద్ధ తిరుపతి ఆధ్వర్యంలో జరిగింది. ప్రజాపాలన – 99 రోజుల ప్రగతి ప్రణాళికపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సిద్ధ తిరుపతి మాట్లాడుతూ రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో తాగునీటి సరఫరా, బోరింగ్ మరమ్మతులు మరియు ఇతర మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై గ్రామస్థులతో చర్చించారు.అదేవిధంగా ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామస్థాయి మహిళా సిబ్బందిని ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి, వార్డ్ సభ్యులు, మహిళలు, గ్రామస్థులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం చర్ల కొండాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర,రథోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవ మూర్తులను రథంపై చేర్చి గుడి చుట్టూ రథోత్సవం నిర్వహించారు.ఇట్టి జాతరకు రాయికల్, జగిత్యాల, కోరుట్ల, మల్లాపూర్, మేడిపల్లి మండలాల నుండి భక్తులు హాజరై,రథోత్సవం లో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ పూజారి దేవుని నారాయణ, సర్పంచ్ దేవుని రవి, ఉప సర్పంచ్ ఆర్మూర్ లక్ష్మీనారాయణ, నాయకులు చుక్కపొట్ల లక్ష్మీనర్సు, ఇందూరి శిరీష రాకేష్,అల్లకొండ సుదర్శన్, ఆకుల లక్ష్మీనారాయణ,ఆర్మూర్ లక్ష్మీనారాయణ,గోపి రాజారెడ్డి,పిప్పోజి మహేందర్ బాబు గ్రామ యువత పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదుగాలి

**- ప్రణాళిక తో చదివితే విజయం సాధించవచ్చు**

**- నరేంద్ర విద్యాలయం ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం**

**సూర్య గంగాధర**



విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఎదుగాలని నరేంద్ర విద్యాలయం హై స్కూల్ యాజమాన్యం గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. పాఠశాల ఆవరణలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా, ఉత్తమ క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే విజయం సాధించవచ్చన్నారు. విద్యార్థులు తల్లితండ్రుల పట్ల, పెద్దల పట్ల గౌరవంగా ఉండాలన్నారు. చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు ఆటపాటలతో ఉత్సాహం గా గడిపారు. డాన్స్ స్టెప్పులతో తల్లితండ్రులను ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపధ్యాయ బృందం, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఉదారతను చాటుకున్న యువనాయకుడు

**సూర్య వెల్గటూర్**



వెల్గటూర్ మండల కేంద్రంలోని భక్తఅంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువనాయకుడు మెరుగు నరేష్ గౌడ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నాడు.తన సేవాభావంతో ఎల్ల ప్పుడూ ప్రజల మనిషినని మరోమారు గుర్తు చేశారు. మండల కేంద్రానికి చెందిన పుట్టపాక రజిత తల్లిదండ్రులు లేక ఇంటి పెద్దదిక్కును కోల్పోవ డంతో ఆమె ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని ఆ కుటుంబానికి శనివారం అందజేశారు. వెల్గటూర్ గ్రామ ప్రజలకు అపత్కార, విపత్కర పరిస్థితుల్లో వెన్నంటి ఉంటూ అదుకుం టాడని, ఆయన రుణం తీర్చుకోలేనిదని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బండమీది గోపి,గుమ్ముల వెంకటేష్, ముగాల సతీష్,శేఖర్, మల్లేష్,శ్రావణ్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయంత్రం సంధ్యా సమయం.. ఆకాశంలో అద్భుతం

**- ఆకాశంలో సూర్య చంద్రు ఒకే చోట**

**సూర్య గంభీరావుపేట**





సాయంత్రం సంధ్యా సమయాన సూర్యుడు అస్తమిస్తున్న వేళ.. చంద్రుడు కూడా పక్కనే రావడంతో చూపారులను కనువిందు చేసింది. ఆకాశంలో ఎరుపు రంగుతో ఆరబోసినట్టుగా సూర్యుడు.. నిండు పున్నమి వేల చంద్రుడు దర్శనమిచ్చారు.శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని మానేరు నది సమీపాన గొల్ల కేతమ్మ బండ దగ్గర ఈ అద్భుత సుందర దృశ్యం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. సాయంత్రం సంధ్యా సమయాన ఆకాశంలో అరుణ వర్ణంలో సూర్యచంద్రులు ఒకేచోట ఉండడాన్ని పకృతి ప్రేమికులు సెల్ఫోన్ కెమెరాల్లో బంధించి సుందర దృశ్యాన్ని ఆస్వాదించారు.

**- ఫోటోలు సూర్య విలేకరి బొంగు మల్లేశం యాదవ్**

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి అండగా కాంగ్రెస్ నేతలు

**సూర్య, వెల్గటూర్**

కష్టాల్లో ఉన్న పేదలకు తోడుగా నిలవడంలోనే నిజమైన మానవత్వం ఉందని వెల్గటూర్ కాంగ్రెస్ నేతలు చాటిచెప్పారు.తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారిన వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన పేదింటి ఆడబిడ్డ వివాహానికి తమవంతు సాయం అందించి పెద్దమనసు చాటుకున్నారు. వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన పుట్టపాక రజిత తల్లిదండ్రులు కోల్పోవడం,నిరుపేద కుటుంబం కావడంతో పెళ్లి ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు గుర్తించారు.మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి తనవంతుగా క్వింటాల్ బియ్యాన్ని శనివారం అందజేసి తన ఓదార్యాన్ని చాటుకున్నారు. అదేవిధంగా ఆడబిడ్డ వివాహానికి పెళ్లి



కానుక గా ఇతర నాయకులు మరియు దాతలు కలిసి రూ. 30,000 రూపాయల నగదు,ఒక చీరను అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు లేని రజితను తమ సొంత బిడ్డలా భావించి,ఆమె పెళ్లికి అండగా ఉండాలనే ఉద్దేశంతో ఈ చిన్న సాయం చేశాం.భవిష్యత్తు లో కూడా పేద ప్రజలకు అండగా ఉంటాం" అని వారు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకుల ఈ ఔదార్యాన్ని చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఒక నిరుపేద కుటుంబానికి కొండంత అండగా నిలిచిన నాయకులను పలువురు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గంగ్ర ప్రతాప్ రావు,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,వార్డ్ సభ్యులు గుండాటి సందీప్ రెడ్డి,నక్క సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్,జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ గంగ్ర శ్రీకాంత్ రావు,మండల బిసి సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,స్థానిక నాయకులు పెద్దూరి భరత్ కుమార్,వెలగందుల సంతోష్, గుమ్ముల అజయ్,కొండ లక్ష్మీనారాయణ, లకుమల్ల సాయి,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పుష్కర ఘాట్లను పరిశీలించిన పోలీసు అధికారులు

**సూర్య,రాయికల్**



మండలంలోని బోర్నపల్లి గ్రామంలో గోదావరి వద్ద నిర్మించిన పుష్కరఘాట్లను జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్,రాయికల్ ఎస్సై సుదీర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా పుష్కర ఘాట్ల వద్ద ఉన్నటువంటి సమస్యలను స్థానిక నాయకులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక నాయకులు కొడిపెల్లి ఆంజనేయులు, పాదం రాజు,కొడిపెల్లి రవి తదితరులు ఉన్నారు.

## చెస్ నెట్వర్క్స్ ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెస్ బోర్డుల పంపిణీ

**సూర్య, బోయినపల్లి.**





చెస్ నెట్వర్క్స్ మరియు ప్రతిమ ఫౌండేషన్ సమన్వయంతో శనివారం ఉదయం బోయినిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చెస్ బోర్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రతిమ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ బోయినపల్లి హరిణి హాజరై మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలు,ప్రాథమికోన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మోడల్ స్కూల్,కస్తూరిబా గాంధీ విద్యాలయం, సోషల్ వెల్ఫేర్ మరియు ప్రవేట్ పాఠశాలల కు చెస్ బోర్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బోయినపల్లి హరిణి మాట్లాడుతూ చెస్ అనేది 64 గళ్లతో ఇద్దరు ఆటగాళ్లు ఆడే మేధో క్రీడ అని పేర్కొన్నారు.ఈ ఆట ద్వారా వ్యూహరచన,ఏకాగ్రత,మేథోశక్తి, ఓపిక,సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెంపొందుతాయని తెలిపారు.ఆటలో ఓడినా మళ్లీ గెలుస్తామనే నమ్మకం కలుగుతుందని, ఓటమి గెలుపుకు పునాది అవుతుందని చెప్పారు.చెస్‌ను మనసుపెట్టి నేర్చుకుంటే విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదం చేస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో బోయినిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమయ్య, చెస్ నెట్వర్క్స్ ఫౌండర్ కోదాడ సుధీర్, డాక్టర్ చెన్నాడి అమిత్ కుమార్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ పీడియాట్రిషన్ బోయినిపల్లి గ్రామ ఎన్నారై పి. శ్రీనివాస్,జిల్లా చెస్ బోర్డు అధ్యక్షుడు గసికంటి శ్రీనివాస్ వివిధ ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు,విద్యార్థిని,విద్యార్థులు ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు

## మల్యాల రాజయ్య మృతి పట్ల సంతాపం

**-కుటుంబ సభ్యులను పరామర్శించిన దొడ్డ బాలాజీ**

**సూర్య, ముత్తారం**



ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి మల్యాల రాజయ్య అకాల మరణం మండలంలో విషాదాన్ని నింపింది. రాజయ్య గుండెపోటుతో మరణించిన విషయం తెలిసి, ఐటి, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, రాజయ్య నివాసానికి వెళ్లారు. మల్యాల రాజయ్య చిత్రపటానికి దొడ్డ బాలాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. పార్టీకి రాజయ్య అందించిన సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నూనేటి క్రిష్ణ, తాటిపాముల శంకర్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్, మల్యాల దేవేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**సూర్య, చందుర్తి**



చందుర్తిమండలం సనుగుల ప్రాథమిక పాఠశాల లో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయినిలకు శాలువాలతో ఘన సన్మానం చేయడం జరిగినది ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సాధికారత, సమాన హక్కులు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తు చేసుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహించమని మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుండి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. విద్య, ఉపాధి, రాజకీయాలు, విజ్ఞానం, క్రీడలు వంటి అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు.మహిళల హక్కులను పరిరక్షించడం, వారికి సమాన అవకాశాలు కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరియు విద్యాపరంగా మరింత అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు.ఈ సందర్భంగా మహిళల సాధికారత కోసం అందరూ కలిసి పనిచేయాలని, మహిళలను గౌరవించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల పోరాటాలకు గుర్తింపుగా, వారి విజయాలను స్మరించుకునే ముఖ్యమైన రోజుగా నిలుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాతరి నాగమణి, చింతల హరిప్య, మాదవి, నవ్యలు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలకు ధ్రువపత్రాలు తప్పనిసరి

**- రూరల్ ఎస్ ఐ మల్లేష్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ , వాహనాలకు ధ్రువ పత్రాలు ఉండాలని పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్ అన్నారు. శనివారం పెద్దకల్వల వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుక తరలిస్తున్న వాహనాలు తనిఖీ చేయగా సరైన ధ్రువపత్రాలు, వాహనాలు నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం తో 12 ట్రాక్టర్ లను పోలీస్ స్టేషన్ తరలించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ వాహన దారులు డ్రైవింగ్ లైసెన్స్ లేనిది నడుప రాదని, 18 ఏళ్ల నిండి ఉండి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉంటేనే వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవన్నారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ప్రకటనకే పరిమితమైన యువవికాసం

**- బి ఆర్ ఎస్ నాయకులు గబ్బర్ సింగ్**

**సూర్య, చందుర్తి**



రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో గొప్పగా ప్రకటనలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, బడ్జెట్లో కనీస నిధులు కూడా కేటాయించకుండా యువతను దారుణంగా మోసం చేస్తోంది అని అసలు ఈ పథకం ద్వారా ఎంతమందికి లబ్ది చేకూరిందో, ఏయే జిల్లాల్లో ఎంతమందికి సహాయం అందిందో ప్రభుత్వం స్పష్టమైన శ్వేతపత్రం విడుదల చేయాలని యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న ప్రభుత్వ తీరును మేము తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే నిధులు విడుదల చేయాలి, లేనిపక్షంలో యువత నుంచి తగిన గుణపాఠం తప్పదని బి ఆర్ ఎస్ చందుర్తి మండల యూత్ అధ్యక్షులు భూక్య గబ్బర్ సింగ్ చందుర్తి మండల కేంద్రం లో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశం లో అన్నారు.

## రామగిరి ఖిల్లా గుట్టలలో వ్యాపించిన మంటలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రామగిరి ఖిల్లా గుట్టలలో శనివారం మంటలు వ్యాపించాయి. వేసవి కాలం కావడంతో చెట్లు ఎండిపోవడం జరిగింది.ఈ క్రమంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే భారీగా చెట్లతో పాటు చెత్తాచెదారం మంటల్లో కాలిపోయాయి. ఈ గుట్టలలో రాళ్లు ఒకదానికి ఒకటి తాకినప్పుడు వెలువడే నిప్పు రవ్వలతో చెత్తాచెదారం అంటుకొని చెట్లను బూడిద చేస్తాయి. గుట్టలలో అంటుకున్న మంటల వ్యాప్తి దూర ప్రాంతం నుంచి మంటలు ఒక లైన్ గా వ్యాపించినట్లు కానవస్తున్నాయి.

## బావిలో శవమై తేలిన బాలుడు

**సూర్య, సారంగాపూర్**



ఈ నెల 3 న హోళీ పండుగ సందర్భంగా స్నేహితులతో కలిసి హోళీ ఆడుకోవడానికి బయటకు వెళ్లిన చెన్నోజి పవన్ తేజ ( 10) గ్రామ శివారులో బావిలో శవమై కనిపించాడు.శనివారం ఉదయమే జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామంలో సారంగాపూర్ ఎస్సై గీత,బీర్పూర్ ఎస్సై రాజు లు పర్యవేక్షణలో సుమారు 30 మంది పోలీసులు గ్రామంలో బావులు,చెరువులు,అటవీ ప్రాంతంలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.సాయంత్రం ఊరి చివరన పాడుబడ్డ బావి లో ఒకవ్యక్తి మృత దేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.వెంటనే స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బావిలో నుండి మృతదేహాన్ని బయటకు తీసి శవాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పోస్ట్ మార్టం నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.కాగా మృత దేహం పై ఎలాంటి అనుమానాస్పద గాయాలు కానీ,దెబ్బలు కానీ లేవని గుర్తించినట్లు తెలిసింది.ప్రమాదవశాత్తు సైకిల్ పై అటుగా వెళుతుండగా జారి పడి ఉండవచ్చునని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా పోస్టుమార్టం రిపోర్ట్ వస్తే గానీ పూర్తి వివరాలు తెలిసే అవకాశం లేదని పోలీసులు చెబుతున్నారు.కాగా మృతిని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.కాగా గత సంవత్సరం హోళీ పండుగ రోజునే ఒక బాలుడు మృతి చెందినట్లు గ్రామంలో జోరుగా చర్చ జరుగుతోంది.వరుస ఘటనల నేపథ్యంలో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సివిల్స్ విజేత సృజన తండ్రి గుడెల్లి రాజేశంకు ఘన సన్మానం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

యూపీఎస్సీ నిర్వహించిన సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో జాతీయస్థాయిలో 55వ ర్యాంక్ సాధించి తెలంగాణలో మొదటి స్థానం దక్కించుకున్న సింగరేణి బిడ్డ గుడెల్లి సృజనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె తండ్రి గుడెల్లి రాజేశంను ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.సింగరేణి ఆర్జీ3 ఓసీ1లో ఉద్యోగి గా పనిచేస్తున్న రాజేశం తన కుమార్తె ప్రతిభను గుర్తించి, ఐదేళ్ల పాటు ఢిల్లీలో కోచింగ్ ఇప్పించి, ఖర్చులకు వెనుకాడకుండా ప్రోత్సహించారని ఆయన కొనియాడారు. భార్య రాణి సహకారంతో కుమారులు రవితేజ, విష్ణుతేజలతో సమానంగా



సృజనను ప్రోత్సహించడం ఆదర్శమన్నారు.సెంటనరి కాలనీలో పదో తరగతి వరకు చదివి, ఇంటర్ హైదరాబాద్‌లో పూర్తి చేసి, జేఎన్టీయూ మంథనిలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన సృజన ప్రపంచంలోనే అత్యంత కఠినమైన పరీక్షలలో ఒకటైన సివిల్స్‌లో విజయం సాధించడం గర్వకారణమని అన్నారు. ప్రతి సింగరేణి ఉద్యోగి తమ పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేయాలని, ఈ విషయంలో గుడెల్లి



రాజేశం కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గని మేనేజర్ రావుల పాపయ్య, రక్షణ అధికారి అజయ్ కుమార్, సంక్షేమ అధికారి సాయి స్వరూప్, యూనియన్ నాయకులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## విలువిద్యలో సత్యాచాటిన "కోడారి శ్రీహన్ష్"

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



విలువిద్యలో కునారంకు చెందిన కొడాలి శ్రీహన్ష్ సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నిక య్యాడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 10, అండర్ 13, అండర్ 15 విభాగాలలో పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీలలో అండర్ 10 విభాగంలో సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ పెగడపల్లి విద్యార్థి శ్రీహన్ష్ మార్చి 8న హైదరాబాద్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత పొందినాడు.మంథనిలో ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కోడారి సంపత్ రజితల కుమారుడు పెగడపల్లి లోని లెర్నింగ్ స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్నాడు.విద్యార్థి తండ్రి సైతం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ దగ్గర శిక్షణ పొంది, 18 నేషనల్ పోటీలలో పాల్గొన్నారు. ఇప్పుడు కోడారి సంపత్ కుమారుడు కోడారి శ్రీహన్ష్ సైతం తండ్రి గురువు దగ్గరే శిక్షణ పొందు తున్నాడు.తండ్రి సంపత్ జాతీయస్థాయి క్రీడాకారుడు కాగా తనయుడు సైతం అదే బాటలో ప్రయాణిస్తూ రాణిస్తుండటం పట్ల కరీంనగర్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, నిర్వాహ కులు మహేందర్, సంతోష్ లు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ప్రణాళికలో గ్రామ స్వచ్ఛత

**- ప్రభుత్వం స్థలాలఆవరణలో పారి శుద్యాన్ని శుభ్రపరచిన అధికారులు, సర్పంచ్**

**సూర్య కోరుట్ల రూరల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99వ రోజుల ప్రణాళికలో భాగంగా ఈరోజు చిన్న మెట్పల్లి గ్రామ స్థాయిలో సన్నాహక సమావేశం నిర్వహించి గ్రామపంచాయతీ కార్యాలయం శుభ్రపరచడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99వ రోజుల ప్రణాళికలో భాగంగా ఈరోజు చిన్న మెట్పల్లి గ్రామ స్థాయిలో సన్నాహక సమావేశం నిర్వహించి గ్రామం లోని ప్రజల్లో అవగాహనా కోసం పాఠశాలల అంగన్వాడి సెంటర్లు బస్టాండు మరియు ప్రభుత్వ స్థలాలు శు భ్రం చేయడం జరిగింది ఇట్టి కాయక్రమం లో మహమ్మద్ రహీం సర్పంచ్ గ్రామ పాలకవర్గం సభ్యులు, కార్యదర్శి , అంగన్వాడి టీచర్లు గ్రామపం చాయతీ వార్డు మెంబర్లు యువత మహిళా సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పరిశుభ్రత కార్యక్రమం

**సూర్య ఎండపల్లి**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రాణా లిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా ఎండపల్లి మండలం ఉండేడ గ్రామ ంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం శనివారం గ్రామ సర్పంచ్ ఆవుల మమత తిరుపతి ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతు రవి, పంచాయతీ కార్యదర్శి మారుతి, అంగన్వాడి టీచర్ ఆశ కార్యకర్త, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ ర్యాంక్ సాధించడం మన జిల్లాకే ఆదర్శం

**-పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సివిల్స్ ర్యాంక్ సాధించడం మన జిల్లాకే ఆదర్శమని పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రామ్మూర్తి అన్నారు. శనివా రం సెంటినరీ కాలనీ లో సివిల్స్ సాధించిన గుడెల్లి సృజన తల్లిదం డ్రులు గుడెల్లి రాజేశం-రాణి లను పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గుడెల్లి సృజన 55వ ర్యాంక్ సాధించడం హర్షిం చదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్, కొలిపాక సత్యనారాయణ, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు యాదగిరి, ఎల్లె రామ్మూర్తి, కామణి రాజేశం, మెండ రాజమౌళి, బండి రాజనర్సు, వేముల సతీష్, దొంతుల రవీందర్, ఆడెపు వైకుంఠం, వలస చందు, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన ఆవిష్కృత్-2026

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న ఆవిష్కృత్-2026 టెక్ ఫెస్ట్ శనివారం ముగిసింది. సాంకేతిక పండుగలో భాగంగా టెక్నికల్, నాన్ టెక్నికల్ ఈవెంట్స్ ను ఆయా బ్రాంచ్ ల విద్యార్థులు ప్రద ర్శించారు. కళాశాలకు చెందిన విద్యార్థులతో పాటు ఇతర కళాశాలల విద్యార్థులు వీటిని సందర్శించారు. సెంటినరీ కాలనీకి చెందిన ప్రగతి పాఠ శాల విద్యార్థులు టెక్నికల్ ఫెస్ట్ లో తయారు చేసిన ఈవెంట్స్ ను తిలకిం చారు. వీటి ప్రాధాన్యతను ఆయా బ్రాంచ్ ల కో-ఆర్డినేటర్లు చిన్నారులకు వివరించారు. అత్యుత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు. విద్యా ర్థుల నృత్యాలు, కోలాహలంతో టెక్ ఫెస్ట్ ముగిసింది. ముగింపు కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్, మెకానికల్ ప్రొఫెసర్ చెరుకు శ్రీధర్ రెడ్డి, పరిపాలనాధికారి సుమన్, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

**సూర్య ఓదెల**

ఓదెల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శనివారం రోజు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో హెచ్ఎం వి పద్మ అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ ముఖ్యఅతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు చాలా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. హెచ్ఎం పద్మ మాట్లాడుతూ పాఠశాల దశలో మీరు పొందిన అనుభవాలను ఉపాధ్యాయుల నుండి మీరు తీసుకున్న మంచి విషయాలను గురించి, జీవితంలో మంచి మార్గంలో ఉండే విధంగా అందరూ జీవిత ఆశయాన్ని ఏర్పాటు చేసుకోవాలని, మంచి మార్గంలో ఉండాలని తెలిపినారు. అందరు బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోత్కపల్లి హెచ్ఎం సాంబయ్య మాజీ ఎస్ఎంసి చైర్మన్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు తీర్చాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి**

**సూర్య కోనరావుపేట**



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏపీఓకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల వేతనాలను పంచాయతీల ద్వారానే చెల్లించాలని మార్చి 2న జారీ చేసిన మెమోను రద్దు చేయాలని కోరారు. పంచాయతీ సిబ్బందిని పీఆర్సీ పరిధిలోకి తీసుకురావడంతో పాటు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.గ్రామాల ను పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామీణ ప్రాంతాల్లో అంటువ్యాధులు, అనా రోగ్య సమస్యలు రాకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో పంచాయతీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, కనీస వేతనాలు అందిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ కమిటీ సభ్యులు బత్తుల రమేష్, దేవయ్య, నర్సయ్య, రాజు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## వేసవిలో ఆరోగ్యంపై అవగాహన

**-శ్రీవాణి పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



స్థానిక శ్రీవాణి పాఠశాలలో వేసవి నేపథ్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పిల్లలకు నీటి ప్రాముఖ్యతను తెలియజేయడానికి వాటర్ పూల్ ఆటలు నిర్వహించారు. పిల్లలు నీటితో ఆటలు ఆడుతూ ఆనందంగా గడిపారు.అలాగే వేసవిలో శరీరానికి చల్లదనం ఇచ్చే ఫ్రూట్ సలాడ్ను పిల్లలకు అందించారు. చిన్నారులు ఎంతో ఆసక్తిగా ఫ్రూట్ సలాడ్‌ను ఆస్వాదించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎక్కువగా నీరు తాగడం, పండ్లు తినడం, బయటకు వెళ్లేటప్పుడు క్యాప్ ధరించడం వంటి సూచనలు చేశారు. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, పుచ్చకాయ వాటిని ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు ఆనందంతో పాటు ఆరోగ్యానికి సంబంధించిన మంచి అలవాట్లు కూడా నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుళ్ళ లక్ష్మణ్ కుమార్, హెచ్ఎం మానస , ఇన్‌చార్జ్ అశోక్, ఉపాధ్యాయులు పి. శారద, బి. శారద, ప్రసన్న, బి. సంధ్య, పద్మ, మనిష పాల్గొన్నారు.

## పదవ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**- మండల విద్యాధికారి నరేషం**

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని అర్బన్ మరియు రూరల్ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశా లలలో చదివే విద్యార్థుల కోసం తెలంగాణ విద్యాశాఖ ఈ సంవత్సరం మార్చి ఏప్రిల్లో నిర్వహించే పదవ తరగతి పరీక్షల కోసం 8 పరీక్ష కేంద్రా లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పరీక్షలు తేదీ 14-03-2026 నుండి ప్రారంభమై 13-04-2026 వరకు జరుగును. ఈ పరీక్షలకు మొత్తం 1684 మంది విద్యార్థులు హాజరవుచున్నారు. 8 పరీక్ష కేంద్రాలకు గాను ఎనిమిది మంది చీఫ్ సూపర్డెంట్లు, 8 మంది డిపార్ట్మెంటల్ అధికా రులను మరియు ఇద్దరూ వెహికల్ ఇన్చార్జిలను మరియు ఇద్దరు కస్టోడి యన్స్ పోలీస్ స్టేషన్లో ఉబవర్ఆశీల పేపర్లు భద్రపరుచుటకు నియమిం చడం జరిగింది.

# “కన్న తల్లి”ని కాటికి పంపిన “కసాయి” కొడుకు...

**- జల్సాలకు అలవాటై డబ్బులు బంగారం మాయం చేసిన ఘనుడు - అన్న పెళ్లి ఆపాలని “దుర్మార్గపు ఆలోచన”**

**- నాలుగు రోజుల్లో కేసును ఛేదించిన పోలీసులు - అభినందించిన రూరల్ ఏసిపి విజయ్ కుమార్**

**సూర్య, రామడుగు**

రామడుగు మండల కేంద్రానికి చెందిన ఈరెల్లి గౌరమ్మ 52 అనే వృద్ధురాలు ఈ నెల 3న హత్యకు గురైంది.. అనుమానాస్పద మృతి కేసుగా పోలీసులు నమోదు చేశారు. హత్య కేసును రామడుగు పోలీసులు నాలుగు రోజులు కేసులు ఛేదించి నిందితున్ని కటకటాల్లోకి పంపించారు. శనివారం రామడుగు పోలీస్ స్టేషన్లో ఏసీపీ విజయ్ కుమార్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ విజయ్ కుమార్ మాట్లాడుతూ రామడుగు మండల కేంద్రానికి చెందిన ఈరెల్లి గౌరమ్మ 52 అనే మహిళ ఈ నెల మూడున ఇంట్లో నిద్రిస్తున్న మధ్యాహ్నం సమయంలో పట్టపగలే హత్యకు గురైంది. మృతురాలికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు మహేష్ కుమార్ ఉపాధి నిమిత్తం సింగపూర్ కు తరచూ వెళ్లి వస్తుండేవారు. చిన్న కుమారుడు అనిల్ కుమార్ గ్రామంలో వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో మృతురాలి పెద్ద కుమారుడు మహేష్ తన నాన్న కి సింగపూర్ నుండి 5 లక్షలు వరి ధాన్యం 4 లక్షలు రైతుబంధు డబ్బులు బ్యాంకు ఖాతాలో వేశారు. మహేష్ కుమార్ పెళ్లి ఈనెల 8న జరగాల్సి ఉండగా పెళ్లి ఖర్చుల నిమిత్తం డబ్బు అవసరం ఉన్నాయని డ్రా చేద్దామని తండ్రి కొమరయ్య అనిల్ కుమార్ ని తీసుకొని రామడుగు లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకుకి వెళ్ళి



ఖాతాలో చెక్ చేయగా కేవలం లక్ష రూపాయలు మాత్రమే ఉన్నాయని బ్యాంకు అధికారులు తెలిపారు. పెద్ద కుమారుడు మహేష్ కు సంబంధించిన 12 గ్రాముల బంగారు బ్రాస్లెట్, రెండు బంగారం ఉంగరాలు అందులో ఒకటి ఏడు గ్రాములు మరొకటి ఆరు గ్రాములు ఇంట్లోకనిపించకుండా పోవడంతో వాటి గురించి అనిల్ కుమార్ ను అడగగా తెలంగాణ గ్రామీణ బ్యాంకులో కంటే ముద్ర బ్యాంకులో వడ్డీ ఎక్కువగా ఉందని డబ్బులు అందులో వేశానని అబద్ధం ఆడాడు. కాని చాలా రోజుల క్రితం బంగారం నేరస్తుని వద్ద ఉందని చెప్పాడు. కానీ ఏటీఎం గురించి అని అబద్ధం చెప్పి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో సంతకం నేరస్తుని నాన్న తో చేపించి లక్ష రూపాయలతో పాటు బంగారం కూడా కరీంనగర్ లో గుర్తు తెలియని వ్యక్తులకి అమ్మి నేరస్తుడు తన జల్సాలకి అనిల్ కుమార్ ఇష్టానుసారంగా ఖర్చు చేశాడు. పెళ్లి ఖర్చుల కోసం ఎలాగైనా డబ్బులతో పాటు బంగారం తీసుకురావాలి అని ఇంట్లో వాళ్ళు అందరు అనిల్ ను ఒత్తిడి చేయడంతో అదే రోజు మధ్యాహ్నం తీసుకొస్తానని బయటకు వెళ్ళాడు.. ఖర్చు చేసిన డబ్బులు బంగారం తండ్రి అన్నకు ఎలా ఇవ్వాలిఆలోచిస్తూ వుండగా ఈ నెల 3న మధ్యాహ్నం రామడుగు గ్రామానికి చెందిన గుమ్మల కిష్టయ్య కూతురు పెళ్లికి తండ్రి పెద్ద కుమారుడు మహేష్ వెళ్లారు. అనంతరం అమర కొండ సురేష్ని తీసుకొని మహేష్ పెళ్లి కార్డ్స్ పంచేదుకు కరీంనగర్ వెళ్లారు. ఎలాగైనా అన్న పెళ్లిని ఆపాలనిఇదే అదునుగా భావించి ఈ నెల మూడున మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న తల్లి గౌరమ్మను చిన్న కుమారుడు అనిల్ కుమార్ఇంట్లో ఉన్న కత్తి తీసుకువచ్చి తల్లి గొంతును కనికరం లేకుండా గట్టిగా కోయడంతో అక్కడికక్కడే మృతి చెందింది.కాగా ఈ నెల ఐదున మృతురాలి పెద్ద కుమారుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మృతురాలు చిన్న కుమారుడు అనిల్ కుమార్ను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారణ చేపట్టడంతో హత్య చేసిన తీరును నిందితుడు అనిల్ ఒప్పుకున్నాడు. హత్యకు ఉపయోగించిన కత్తి వస్తువుల ను ఎస్సై రాజు స్వాధినపరచుకుని కేసును చాకచక్యంగా నాలుగు రోజుల్లో ఛేదించారు. నిందితుడు అనిల్ కుమార్ను అరెస్టు చేసి కటకటాలోకి పంపించారు. పత్రి కేసును తొందరగా ఛేదించినందుకు ఏసిపి విజయ్ కుమార్ ఎస్సై రాజు పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# శ్రామిక మహిళల ఉపాధి రక్షణ చట్టాల అమలుకై పోరాడుదాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రాష్ట్ర పిలుపు మేరకు ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా 8వ కాలనీ ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో పోస్టర్ విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి డి.బుచ్చమ్మ, జిల్లా నాయకురాలు ఈ.మేరీ, జే.నిర్మల, బండ పద్మ, పట్టణ అధ్యక్షురాలు కుందారపు శారద మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 79 సంవత్సరాలు గడిచినా మహిళలు ఇంకా ఇంట్లోనూ, బయట, పని ప్రదేశాల్లోనూ అవమానాలు, వేధింపులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతోన్మాద శక్తులు మహిళలను మనువాద భావజాలాలతో వంటింటికే పరిమితం చేయాలని ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. మహిళలపై దాడులు, మానభంగాలు, యాసిడ్ దాడులు, చిన్నపిల్లలు మరియు వృద్ధులపై అత్యాచారాలు, హత్యలు వంటి ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. మహిళలకు భద్రత లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న మహిళా హక్కులు, చట్టాలను ప్రభుత్వాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా శ్రామిక మహిళల ఉపాధి రక్షణ చట్టాలను అమలు చేయాలని, సమాజంలోని మహిళలందరూ ఐక్యమై పోరాటాలలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం 8వ కాలనీ పట్టణ నాయకురాలు యు.పద్మ, ఎం.లక్ష్మి, రాజమణి, దురుశలత, బాద అనసూర్య, పి. సమ్మక్క, ఓ. వెంకటమ్మ, స్వరూప, గుండు పద్మ, దుర్గం లక్ష్మి, కే. లావణ్య, బి. భవాని, లక్ష్మీ స్వరూప, మండల మణెమ్మ, భాగ్యలక్ష్మి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్‌లో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, వైస్ చైర్ పర్సన్ గూడూరు అంజలి, మున్సిపల్ మహిళ కార్మికులను, మెప్మా మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్ పర్సన్ అంజలిలను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అహ్మద్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**- మహిళ ప్రతినిధులు అంటే ఇద్దరేనా...!?**



శనివారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు జరగగా కేవలం చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లు మాత్రమే పాల్గొనడం పట్ల పలువురు మహిళ కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కేవలం ఇద్దరు మాత్రమే పాల్గొనడం మిగతా వారికి సమాచారం లేకపోవడాన్ని, తమను పిలవకపోవడాన్ని మిగతా మహిళా కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పాలకవర్గంలో మొత్తం 17 మంది మహిళ కౌన్సిలర్లు ఉండగా కేవలం ఇద్దరు మాత్రమే పాల్గొనడం వారిచేతనే కార్యక్రమం జరిపించడం తమను అవమానించిన ట్లేనని కౌన్సిలర్లు అభిప్రాయపడుతున్నారు. బిఆర్ఎస్, బిజెపి కౌన్సిలర్ కే కాకుండా, కాంగ్రెస్ మహిళా కౌన్సిలర్ల సైతం సమాచారం లేదని, మున్సిపల్ అధికారులు సైతం ఈ వ్యవహారంలో ప్రేక్షక పాత్ర వహించడం ఏమిటని అంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్యక్రమాలు చేపడితే తప్పనిసరిగా అందరికీ సమాచారం ఇవ్వాలని వారు అంటున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట

**- ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. శనివారం కమాన్ పూర్ మండలంలోని రొంపి కుంట గ్రామంలో అంగన్వాడి టీచర్ గుమ్మడి శారద ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముందస్తు నిర్వహించారు. మహిళలకు శ్రీమంతాన్ని తహసీల్దార్ వాసంతి చేతుల మీదుగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్రీడలు నిర్వహించి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, తహసీల్దార్ ముస్త్యాల వాసంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, గ్యాస్ లో సబ్సిడీ, ఉచిత కరెంటు, స్వశక్తి గ్రూపుల మహిళలకు ఆర్టీసీ బస్సులను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి మహిళను స్వావలంబన దిశగా చేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.తహసీల్దార్ వాసంతి మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా రాజకీయాల్లో ఉద్యోగాల్లో రాణించాలని పేర్కొన్నారు. ఎందరో మహిళలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎదిగిన వారు ఉన్నారని ప్రతి మహిళ విద్య అభ్యసించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ శ్యామ్ సుందర్ గౌడ్, ఆర్ ఐ ప్రవంతి, కార్యదర్శి ఘనీ తో పాటు వార్డు సభ్యులు అనిల్,అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మీ, రజియా పాల్గొన్నారు.

# మహిళా సమరానికి చట్టమే ఆయుధం

**- జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ‘న్యాయ చైతన్య’ సదస్సు**

**సూర్య, కరీంనగర్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు స్థానిక అపూర్వ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. రాణి ఆదేశాలతో ‘న్యాయ చైతన్య’ సదస్సును నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు మరియు పానెల్ అడ్వకేట్‌లు మాట్లాడుతూ ఆడపిల్లలకు కేవలం చదువు మాత్రమే కాదని తమను తాము రక్షించుకునే చట్టబలం కూడా ఉండాలని అన్నారు. వేధింపులను భరించడం అంటే నేరాన్ని ప్రోత్సహించడమేనని స్పష్టం చేశారు. నూతన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) లోని కఠినమైన సెక్షన్ల నేరగాళ్ల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పెళ్లి పేరుతో మోసం చేసే సెక్షన్ 69, వేధించే సెక్షన్ 78 వంటివి మహిళల భద్రతకు కవచంగా ఉన్నాయని వివరించారు. ఏ పోలీస్ స్టేషన్‌లోనైనా కేసు నమోదు చేసే ‘జీరో ఎఫ్.ఐ.ఆర్’ హక్కు గురించి బాధితులకు అందే ఆర్థిక పరిహారం, ఉచిత న్యాయవాద సదుపాయం గురించి తెలియపరిచారు. విద్యార్థినుల నుంచి విశేష స్పందన లభించింది. అపూర్వ కాలేజీ విద్యార్థినులందరూ ముక్తకంఠంతో మహిళా చైతన్య ప్రతిజ్ఞ చేస్తూ అన్యాయంపై గళమెత్తుతామని శపథం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సభ్యులు, పెరుక రంగ య్య పటేల్, చిట్టి చంద్ర ప్రకాష్ రెడ్డి, ఏ. కిరణ్ కుమార్, పానెల్ అడ్వకేట్లు ఎస్వీఆర్ కృష్ణ, బొజ్జ శ్రీలక్ష్మి, బాశెట్టి సమత రాణి, నాజియా కతీజా, తిరుమణి అశ్విని, బలుసుల శాంతి కుమార్‌లతో పాటు కళాశాల చైర్మన్ పి. వేణు, ప్రిన్సిపాల్ కే. మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ రాధిక,అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం మహిళా పానెల్ అడ్వకేట్ లకు, కళాశాలలోని 5 మంది ఉత్తమ విద్యార్థినులకు, ముగ్గురు మహిళా అధ్యాపకులకు, ఇద్దరూ మహిళ స్వీపర్లకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా శాలువాలతో సత్కరించి అభినందనలు.






# అంగన్వాడీ కేంద్రంలో బాలమృతం పంపిణీ చేసిన కౌన్సిలర్

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల పట్టణం లోని నాలుగవ వార్డు అంగ న్వాడీ పాఠశాలలో స్థానిక కౌన్సిలర్ క్యాదాసు నవీన్ చిన్నారులకు కోడిగుడ్లు, బాలామృతం పంపించేశారు.